విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ✱✱✱ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704481

సంపుటి 24 సంచిక 104 విజయవాడ 20—7—74 శనివారం 4 పేజీలు 18 పైసలు

రాష్ట్రపతి పదవికి శ్రీ ఫక్రుద్దీన్ నామినేషన్

న్యూఢిల్లీ, జులై 19

రాష్ట్రపతి పదవికి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పేరును ప్రతిపాదిస్తూ కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ నేడు నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రంపై శ్రీ ఫక్రుద్దీన్ అభ్యర్థిత్వాన్ని ప్రధాన మంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు, మరో తొమ్మిది మంది కాంగ్రెసు నాయకులు ప్రతిపాదించగా మరో పది మంది కాంగ్రెసు నాయకులు బలపరిచారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ బి యన్ బెనర్జీ పార్లమెంటుభవనంలో స్వీకరించారు.

ఇష్టలోకం

60 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినందుకు మిమ్మల్ని మరో డిపార్టుమెంటు ఇన్‌ఛార్జిగా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం.

నెల్లిమర్లలో మామూలు పరిస్థితి ఏర్పడలేదు

శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 19

విశాఖపట్నం జిల్లా, నెల్లిమర్ల జూట్ మిల్లు వద్ద మామూలు పరిస్థితి ఏర్పడిన వెంటనే మేనేజ్‌మెంటు ప్రకటించిన లాకౌట్‌ను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని కార్మిక మంత్రి శ్రీ యల్. లక్ష్మణదాస్ నేడు శాసనసభలో తెలియ చేశారు.

ఈనెల 10 వ తేదీన ఇక్కడ జరిగిన ఘటనలలో నలుగురు కార్మికులు, ఒక లేబర్ ఆఫీసరు మరణించారు.

341 వ నిబంధన క్రింద శ్రీ పద్మనాభరాజు (కాం), శ్రీ రామశర్మ (కమ్యూ) ఇచ్చిన నోటీసుపై మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఈ విషయం చెప్పారు.

[illegible] మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు, లేబర్ ఆఫీసరు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని శ్రీ పద్మనాభరాజు కోరారు.

లాకౌట్ ఎత్తివేసే విధంగా ప్రభుత్వం [illegible] లేని పక్షంలో రక్షణ నిబంధన లను ఉపయోగించి లాకౌట్ ఎత్తి వేయించాలని శ్రీ బి. రామశర్మ కోరారు.

విద్యుత్ సరఫరా విరిచిపోతున్నందు వల్లనూ, ఉత్పత్తి పెంపుచేసే ఉద్దేశంతోనూ ఆదివారం కూడా పని చేసేందుకు కార్మికులు ఒప్పందం కుదుర్చుకున్నారు. షిఫ్టులలో మేనేజిమెంట్ కొన్ని మార్పులు చేసినందున ఈ నెల మొదటి వారంలో ఆదివారం పనిచేసేందుకు కార్మికులు నిరాకరించారు, అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

అధికలాభాలు గుంజే ప్రయివేటు రంగంపై కట్టుదిట్టమైన చర్యలు

ఎ. ఐ. సి. సి. సమావేశాలను ప్రారంభిస్తూ శ్రీ శంకర్‌దయాళ్ శర్మ సూచన

న్యూఢిల్లీ, జులై 19

ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు లాభాలే ప్రధానంగా పెట్టుకున్న ప్రైవేట్ రంగంపట్ల దృఢంగా వ్యవహరించవలసిందిగానూ, వారి లాభాలపై కంట్రోలు విధించేందుకు చర్యలు తీసుకోవలసిందిగాను కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ నేడిక్కడ పిలుపిచ్చారు.

మూడు రోజులపాటు ఇక్కడ జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశాలను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రైవేట్ రంగ వ్యాపారుల అవినీతి చర్యలు, వారి అండర్ ఇన్‌వాయిసింగ్, ఓవర్ ఇన్‌వాయిసింగ్‌లపట్ల గట్టి కంట్రోలు విధించి, ప్రజల బాధలతో వ్యాపారం చేసే వారిని కఠినంగా శిక్షించవలసిందిగానూ ఆయన కోరారు.

ఇంతవరకు అసలు పన్నులు కట్టని పెద్ద భూస్వాములనుండి వసూలను సమీకరించవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

గట్టి నిర్ణయాలు తీసుకోవటంద్వారా మాత్రమే ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించగలం అని ఆయనన్నారు.

ఈ విషయంలో ఎ. ఐ. సి. సి. పరిశీలనకు కాంగ్రెస్ కార్యవర్గం రూపొందించిన ఆర్థిక విధాన తీర్మానంలో స్పష్టంగా పేర్కొనటం జరిగిందన్నారు.

విద్వంధ పోటుపు పేరుతో ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్సులను ప్రస్తావిస్తూ, సమగ్ర కార్యక్రమంలో అవి ప్రాథమిక దశలు మాత్రమేనని చెప్పారు.

ఈ ఆర్డినెన్సులవల్ల వేతనాలు పొందే వారు బాగా నష్టపోతారు. అయితే కార్మికులకు సంబంధించిన విషయాలతోపాటు ప్రైవేట్ రంగం, ప్రభుత్వ ఖర్చుపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవటం అవసరమన్నారు.

ప్రస్తుత సంక్షోభానికి దారి తీసిన అనేక కారణాలను ఆయన వివరించారు.

విలాస జీవితానికి స్వస్తి చెప్పటంలో ఆదర్శాన్ని నెలకొల్పవలసిందిగా కాంగ్రెసు వాదులకు ప్రత్యేకంగా అధికారంలో వున్న వారికి ఆయన విజ్ఞప్తి చేశారు.

దేశంలోని రాజకీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, అరాచకం, ప్రజాతంత్ర సంస్థలను ధ్వంసంచేయటంద్వారా ఫాసిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పేందుకు అభివృద్ధి నిరోధకశక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు.

ఈ నీచమైన కార్యక్రమానికి అతివాద దుందుడుకు వాదుల మద్దతుకూడా వారు పొందుతున్నారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మణిపూర్, పుదుచ్చేరిలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ చేతిలో ఈ పార్టీలు ఘోర పరాజయాన్ని పొందిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆర్థిక సంక్షోభం నుంచి ప్రజలలో కల్గిన అసంతృప్తిని విచ్ఛిన్న మార్గాలవైపు ఈ పార్టీలు మళ్ళించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు.

బీహార్ శాసనసభ రద్దుకోసం జయప్రకాశ్ నడుపుతున్న ఉద్యమాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

పార్టీ రహిత ప్రజాస్వామ్యం మన ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. అన్ని ప్రజాతంత్ర పార్టీలతో జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు ఇవ్వబడిన పిలుపు దేశంలో ధనికుల నియంతృత్వాన్ని నెలకొల్పేందుకే ఉద్దేశించబడిందని ఆయన అన్నారు.

గుజరాత్‌లో కాంగ్రెస్, యితర ప్రజాతంత్ర శక్తులు బలహీనంగా వుండటం రాష్ట్ర శాసనసభ రద్దుకు దారితీసింది. అయితే బీహార్‌లో కాంగ్రెస్, యితర ప్రజాతంత్ర శక్తులు వీరి ఆటను అరికట్టాయి అని శ్రీ శర్మ చెప్పారు.

అంతర్జాతీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, భారత విదేశాంగ విధానానికి విజయాన్ని చేకూర్చిన విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, ప్రధాని శ్రీమతి గాంధీలను ఆయన అభినందించాడు.

ఉపఖండంలో శాంతి సాధనకు భారత్ చేస్తున్న ప్రయత్నాలకు పాకిస్తాన్ ఆటంకం కలుగజేయటంవల్ల, మామూలు సంబంధాలను నెలకొల్పుకోవటంలో చైనా అవలంబిస్తున్న వైఖరిపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పతాకం ఆవిష్కరణ

అంతకుముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ శర్మ, రాజీనామాకోసం అభివృద్ధి నిరోధకులనుంచి వత్తిడులకు గురవుతున్న ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించవలసిందిగా కాంగ్రెస్ సేవాదళ్ వాలంటీర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కొన్ని అభివృద్ధి నిరోధక శక్తులు ఆర్ యస్ ఎస్ బ్రిగేడ్‌తోనూ కాంగ్రెస్‌కు పంబంధంలేదని ఆయనన్నారు.

పార్టీ సేవాదళ్ పటిష్టవంతంగానూ, ఐక్యంగానూ వుంటే లెజిస్లేటరు పోలీస్ రక్షణను కోరవలసిన అవసరం వుండదన్నారు.

ప్రజాతంత్ర విలువలను నాశనం చేసేందుకు ప్రజలను హింసాకాండకు రెచ్చగొట్టేందుకు యువకులను అభివృద్ధినిరోధక శక్తులు వినియోగించుకుంటున్నాయని ఆయ నన్నారు.

ప్రజాస్వామ్య, పార్లమెంటరీ సంస్థలలో ప్రకటించిన విధంగానే ప్రణాళికలు ఉండాలని, దీనిని వ్యతిరేకించే శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు యిచ్చారు.

వివేదికపై శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీమతి ఎమ్ చంద్రశేఖర్, శ్రీమతి పూరబి ముఖర్జీ, శ్రీ అజీజ్ ఇమామ్‌లు ఆసీనులయ్యారు.

1969 సెప్టెంబరులో జరిగిన ఎ.ఐ.సి.సి సమావేశంనుండి ద్రవ్యోల్బణం, ఆహార ధాన్యాల కొరతవల్ల ఎక్కువమంది ప్రజలలో కలిగిన అనిశ్చిత పరిస్థితులను కొద్ది గ్రూపులు దేశంలో హింసను ప్రేరేపించాయని వివేదికలో పేర్కొన్నారు. వీటిని అధికారంచేజిక్కించుకొనబోయి, పరాజయం పొందిన "మితవాద, స్వార్థపర శక్తులుగా" పేర్కొన్నారు. పార్లమెంటరీ యేతర పద్ధతులద్వారా ఈ శక్తులు ప్రజల తీర్పును వమ్ము చేయాలని చూస్తున్నట్లుగా చెప్పారు. బూటకపు తీవ్రవాదం, అర్థం పర్థంలేని హింసతో తమ సిద్ధాంతాలను వమ్ము చేసు చేసుకోవద్దని యువజనులకు ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు.

రాజ్యాంగాన్ని, దేశ పునాదిని దెబ్బతీసే వారిని ఓడించడానికి మన యువకులను, యువతులను, మేధావులను, కార్మికులను, రైతులను సమైక్యపరచడానికి కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వాన తమ భేదాభిప్రాయాలు విస్మరించాలని అన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై

గత కొద్ది సంవత్సరాలుగా అంతర్జాతీయంగా ప్రధాని నాయకత్వాన భారతదేశం ప్రముఖ పాత్ర వహించిందని వివేదికలో చెప్పారు.

డీగోగార్షియాలో సైనిక స్థావరాలు ఏర్పరచాలని అమెరికా, బ్రిటన్‌లు ఒక అంగీకారానికి రావడంవల్ల తీవ్రమైన ఆందోళన, విదురుత్సాహాన్ని కలిగించిందని అన్నారు.

గతంలో జరిగిన తప్పుల్ని క్షమించి, సత్సంబంధాలతో ఉపఖండంలోని ప్రజలు కలసి ఉంటారని త్రైపాక్షిక ఒప్పందం తెలుపుతూండగా, అయితే పాకిస్తాన్ మాత్రం అణు పరీక్ష మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి పెద్ద విఘాతం కలిగించిందని నమ్ముతున్నది. ఉపఖండంలో మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి భారత బంగ్లా ప్రభుత్వాలు తమ శక్తి మేరకు కృషి చేస్తున్నాయి అని వివరించారు.

ప్రైవేట్ చక్కెర ఫ్యాక్టరీల స్వాధీనం

శాసనసభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ డిమాండ్

హైదరాబాద్, జులై 19

రాష్ట్రంలోని తొమ్మిది ప్రైవేట్ చక్కెర ఫ్యాక్టరీలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నేడు శాసనసభలో డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రితరపున మంత్రిసాగినూర్య నారాయణరాజు ప్రవేశపెట్టిన గనులు-ఖనిజాలశాఖపద్దులు, మంత్రి శ్రీ బసిరెడ్డి ప్రవేశపెట్టిన పరిశ్రమలు గ్రామీణ చిన్న పరిశ్రమల శాఖ పద్దులపై శ్రీకృష్ణ రెండు రోజుల చర్చను ప్రారంభించారు.

రాష్ట్రంలోని ప్రైవేట్ యాజమాన్యంలో గల తొమ్మిది చక్కెర ఫ్యాక్టరీలకు ఏటా రు. 10 కోట్ల లాభం వస్తున్నదని. అందులో సగం డబ్బు నల్లడబ్బుగా మారిపోతున్నదని శ్రీ శ్రీకృష్ణ విమర్శించారు.

బిర్లా వంటి పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పు పెట్టడం ఆశ్చర్యకరంగా వుంది అప్పు వసూలు చేయటంలో తంటాలుపడాల్సిన అవసరమే లేకుండా పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఋణాలు యివ్వడం మానుకోవాలని ఆయన అన్నారు.

మన రాష్ట్రంలోని సహజ సంపదను స్వాధీన పరుచుకోవటానికి సమగ్ర భూగర్భ పరిశోధనను జరిపించి బృహత్ పథకాన్ని తయారుచేయాలని శ్రీకృష్ణ కోరారు. ఇందుకు సాంకేతిక నిపుణులకమిటీని నియమించాలని చెప్పారు.

ఇంకా ఎంతోకాలం ముడిసరుకులను, ఖనిజ సంపదను విదేశాలకు ఎగుమతిచేసి ప్రబలకవలసిన అవసరం లేకుండా, భవిష్యత్తులో నష్టపోకుండా సమగ్ర పథకాలను తయారు చేయాలని కూడా శ్రీ శ్రీకృష్ణ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగానే ఎన్నో పరిశ్రమలు మనకు రాకుండా పోయాయి. వచ్చినవైనా పూర్తిగా రాకుండా కొన్ని భాగాలు మాత్రమే వచ్చాయని ఆయన విమర్శించారు.

రైల్వే ఎలక్ట్రికల్ సిగ్నల్ వర్క్స్ ఇన్‌స్టిట్యూషన్ ప్రతిపాదన చాలాకాలంగా వుంది. దీనిపై ఏమీ చర్య తీసుకోనందువల్ల యీనాటి వరకు స్థాపించబడలేదు. ముక్కలుగా వచ్చిన ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణ ఇంకా ప్రాథమిక దశలోనేవుంది. వీటి సత్వర విస్తరణకు కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.

రామగుండంలో నైలాన్ ఫ్యాక్టరీ, మంగళగిరిలో టైర్లఫ్యాక్టరీ ప్రభుత్వరంగం లోనే నెలకొల్పాలి. విశాఖపట్నంలో కెమికల్ కాంప్లెక్స్ ఫ్యాక్టరీ పెట్టడానికిగల అవకాశాలను పరిశీలించి ప్లానింగ్‌ను తయారు చేయాలని తెలిపారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలను దివాలా తీయించినందువల్ల విదుద్యోగం

(మిగతా 3 వ పేజీలో)

కాంగ్రెసుపార్టీ నిబంధనావళికి సవరణ

న్యూఢిల్లీ, జులై 19

కాంగ్రెసుపార్టీ క్రియాశీల కార్యకర్తలు మాత్రమే పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభకు, మెట్రో పాలిటన్ సంస్థలకు, స్థానిక సంస్థలకు పోటీ చేయాలనే పార్టీ నిబంధనావళి సవరణను ఎ. ఐ. సి. సి. నేడు పరిశీలించింది.

వర్కింగ్ కమిటీ చేసిన ప్రతిపాదన ప్రకారం క్రియాశీల సభ్యులకు రెండు సంవత్సరాల శిక్షణ వుండాలని, లౌకిక సిద్ధాంతాలమీద, సోషలిజం, ప్రజాస్వామ్యం కల్పించిన నమ్మకం, పార్టీ విధానాలు, కార్యక్రమాలను, పార్టీ నిబంధనలను ఉల్లంఘించి విమర్శించకుండా వుండటం అవశ్యంగా పేర్కొన్నది.

పరిమితి తప్పకుండా మించి క్రియాశీల సభ్యులు అర్హత కలిగి వుండరాదని, వర్కింగ్ కమిటీ నిర్దేశించిన కర్తవ్యాలను, క్రమశిక్షణతో పనిచేయడం అర్హతగా సవరణలో తెలియచేయబడింది.

ప్రధాన కార్యదర్శుల నివేదిక

న్యూఢిల్లీ, జులై 19

ప్రతి సారికి స్వేచ్ఛ పారిశ్రామిక హక్కులను కలుగజేసి సంస్థల పారిశ్రామిక పరివర్తనా క్రమం జరగాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు అభిప్రాయ

శ్రేయో రాజ్యంలో “పోలీసు లాఠీ”



ఇదీ శ్రేయో రాజ్యమనీ పోలీసు రాజ్యం కాదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు— అయితే శ్రేయస్సు ఎవరికి అన్నదే సమస్య.

రైతుకు గిట్టుబాటు ధర చెల్లించాలి

శాసనసభలో శ్రీ నాగిరెడ్డి అనధికార తీర్మానానికి అన్ని పక్షాల సభ్యుల తోడ్పాటు; మంత్రి తిరస్కృతి

హైదరాబాద్, జులై 19

ప్రతి పంటకాలంలో రైతుకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని వడ్డీ వ్యాపారస్తుల నుండి రక్షించడానికి సామాన్య రైతుకు [illegible] ద్వారా పరపతి సౌకర్యం కల్పించాలని, ఎరువులు యితర వ్యవసాయ సామాగ్రితోసహా అత్యావసర వస్తువులన్నీ రైతుకు కంట్రోలు ధరకు సరఫరా చేయాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మంచికంటి నాగిరెడ్డి ప్రవేశ పెట్టిన అనధికార తీర్మానాన్ని ఆమోదించాలని అధికార, ప్రతిపక్ష సభ్యులందరు కోరినప్పటికీ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు శాసనసభలో తిరస్కరించారు.

పంటల ధర నిర్ణయించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ప్రమేయమేమీ లేదని, కేంద్రం ఆధ్వర్యానగల వ్యవసాయ ధరల కమిషన్ యీ ధరలను నిర్ణయిస్తుందని శ్రీ చనుమోలు తెలియచేశారు.

కనీసం రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయవచ్చునుగదా: అని శ్రీ రంగదాసు ప్రశ్నించారు.

మంత్రి: చేస్తూనే వున్నాం.

మంత్రి జవాబును కొనసాగిస్తూ శ్రీ నాగిరెడ్డి ప్రతిపాదించినట్లుగా గోదాముల్ని ప్రతిఫిర్కాలో నిర్మించడం సాధ్యపడదని, ఇప్పుడున్న గోదాముల్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంనిల్వలకు అవకాశం వున్నదని, 5 వ పంచవర్ష ప్రణాళికలో మరొక 1,30,000 టన్నుల నిల్వలకు గోదాముల్ని నిర్మించనున్నట్లు ఆయన తెలియ చేశారు.

రైతులకు అవసరమైన బండిచక్రాలు, వలుగులు, పారలు యితర ఇనుపసామాగ్రి పరఫరాకై ఎనిమిదివేల టన్నుల ఇనుముకు ఆర్డర్ యిచ్చినట్లు మంత్రి చెప్పారు.

శ్రీ నాగిరెడ్డి ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్నింటిని అమలుపరడడానికిదగ్గ చర్యలు తీసుకుంటున్నందున తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఎరువుల కొరత సమయంలో నియమించిన గ్రామస్థాయి కమిటీల నియామకం ఆలస్యం జరగడానికి, కారణాలను మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు వివరించారు.

కమిటీలో నియమించవలసిన ‘రైతు’ అనేమాటకు కరణంలేదా పటేల్‌లో ఎవరిని నియమించాలని వివరణలు యివ్వవలసిందిగా జిల్లాకలెక్టర్లు కోరినందున ఆలస్యం జరిగిందని రైతు అంటే పేదరైతు అని వివరించి పంపినట్లు ఆయన తెలిపారు.

అంతకుముందు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రసంగిస్తూ, నాగిరెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు ప్రకటించారు. రైతులకు చెల్లించే ఋణ విధానంలో సులభపద్ధతిని ప్రవేశపెట్టాలని కోరారు.

జె. దామోదరరావు (ఇం) తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం నెలకొల్పబడిన గోదాములు మధ్య దళారీలు మాత్రమే ఉపయోగపడుతున్నాయి. రైతాంగానికి ఉపయోగపడే విధంగా ప్రతి తాలూకా కేంద్రంలో, ఫిర్కాలలో గోదాముల్ని ఏర్పాటు చేయాలి.

యన్. వెంకటరత్నం: తీర్మానాన్ని బల పరుస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూ) పెద్ద పెద్ద భూస్వాములు ఎరువుల పంపిణీ

(మిగతా 2 వ పేజీలో)

శాసనసభలో పలువురు సభ్యుల ఆందోళన

రైల్వే విద్యుద్దీకరణ పథకం నిలుపుదల వార్తలపట్ల

హైదరాబాద్, జులై 19

విజయవాడ - మద్రాసు రైల్వే విద్యుదీకరణ పథకం పని నిలిపి వేశారన్న వార్తపట్ల రాష్ట్ర శాసనసభలో పలువురు సభ్యులు నేడు తీవ్ర ఆందోళన ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీనివాసులురెడ్డి (యస్. డి. యఫ్) ఈ విషయాన్ని 341 నిబంధనల క్రింద ప్రస్తావించారు.

ఈ రోజు వార్తా పత్రికలలో వచ్చిన సమాచారాన్ని సభ దృష్టికి తెచ్చారు.

ఇది చాలా తీవ్ర విషయమని, దీనిపై కేంద్రంతో చర్చించాలని శ్రీనివాసులురెడ్డి కోరారు. పత్రికలలో వచ్చిన వార్త ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిది అయిన ఈ ప్రాజెక్టుకు స్వస్తి చెప్పడం జరుగుతుందని అన్నారు.

రైల్వే పెట్టుబడులలో కేంద్రం తీవ్ర కోత పెటినందువల్ల విద్యుదీకరణ పథకం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

మద్రాసు-గూడూరులమధ్యలైనుపూర్తి చేసి, గూడూరు-విజయవాడల మధ్య లైనును కాల్చికంగా స్వస్తి చెప్పే ప్రమాదం వుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కదిలి ఎటువంటి ఆటంకం లేకుండా పథకంచేపట్టే విధంగా సత్వచెప్పాలని కోరారు.

పూర్తి సమాచారం తెలుసుకుని మంత్రి ఒక ప్రకటన చేయాలని స్పీకర్ శ్రీ రంగారెడ్డి ఆదేశించారు.

మధ్యాహ్నం పేద పాఠదలాశి మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు మాట్లాడుతూ ఈ విషయమై అధికార సమాచారం ప్రభుత్వానికి అందలేదని అన్నారు. వాస్తవ పరిస్థితి యేమిటో తెలుసుకొని సభకు తెలియజేస్తానని అన్నారు.

దిగువ గోదావరి జలవిద్యుత్ పథకం

హైదరాబాద్, జులై 19

కరీంనగర్ జిల్లా ఇచ్ఛంపల్లి వద్ద నిర్మించే దిగువగోదావరి జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక సర్వే జరుగుతున్నదని రాష్ట్ర మీడియమ్ ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. కృష్ణమూర్తి నాయుడు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ యన్. శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ 1970 లో సమర్పించిన నివేదిక ప్రకారం ఈ ప్రాజెక్టు 91.5 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేయబడి వుంచే (6) లోతం లోడ్ ఫాక్టర్‌తో) 600 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదని అన్నారు.

ఈ పథకం క్రింద మధ్యప్రదేశ్‌లో 20 వేల హెక్టార్ల భూము, మహారాష్ట్రలో 60 వేల హెక్టార్ల భూము మునిగిపోతాయని ఈ రెండు ప్రభుత్వాలు అభ్యంతరం తెలియచేశాయని అన్నారు.

బొంబాయి, జులై 18

23,300 టన్నుల గోధుమలను తీసుకొస్తున్న ఒక అమెరికన్ ట్యాంకర్ బొంబాయి హార్బర్‌లో రెండు రోజులుగా మొరాయిస్తోంది. దీనిని తొలగించటానికి కొలంబో నుండి శక్తివంతమైన టగ్ కోసం ఎదురుచూస్తున్నారు.

దావణగేరే మున్సిపల్ ఛైర్మన్‌గా కమ్యూనిస్టు

బెంగుళూరు, జులై 16

దావణగేరె మునిసిపాలిటీకి ఛైర్మన్, ఉపాధ్యక్షులుగా కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీయుతులు పంపాపతి, హెచ్. కె. రామచంద్రప్పలు ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మునిసిపాలిటీకి ఈ విధంగా ఎన్నికవటం ఇదే ప్రథమం.

మొత్తం 16 సీట్లకు కమ్యూనిస్టుపార్టీ పోటీ చేసి అందులో 14 సీట్లలో విజయం సాధించింది. జనసంఘ్ ఘోరంగా పరాజయం పొందింది.

సామాన్య ప్రజలకోసం నిరంతర పోరాటాలు సల్పుతున్న ఈ తరుణంలో ఈ విజయం పార్టీ గెలుపొందడం రాష్ట్రంలో అందరికీ ఎంతో ఉత్సాహాన్ని రేకెత్తించింది.

సైప్రస్ ప్రజల పోరాటానికి సోవియట్ సహాయం

అధ్యక్షులు పాడ్గోర్నీ హామీ

మాస్కో, జులై 19

సైప్రస్ విచారకర ఘటనలకు అభివృద్ధి నిరోధక శక్తులే కారణమని, సైప్రస్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యానికి వెంటనే స్వస్తి చెప్పాలని సోవియట్ అధ్యక్షులు నికొలాయ్ పాడ్గోర్నీ హెచ్చరించారు.

దక్షిణ ఎమెన్ అధికార ప్రతినిధివర్గం గౌరవార్థం ఏర్పాటైన విందులో ప్రసంగిస్తూ సమోద్య, అంతర్జాతీయ శాంతి విధానాలు అభివృద్ధి నిరోధకులకు గిట్టననే విషయాన్ని సైప్రస్ ఘటనలు రుజువు చేశాయని అన్నారు. తాము కోల్పోయిన స్థానాలను తిరిగిపొందేందుకు, జాతీయ విముక్తి ఉద్యమాలను బలహీనపర్చేందుకు, ప్రజల ప్రగతిశీల భావాలను దెబ్బతీసేందుకు అభివృద్ధి నిరోధక శక్తులు ప్రయత్నిస్తున్నారు.

అధ్యక్షులు మకారియోస్ నాయకత్వాన గల చట్టబద్ధమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రను గ్రీస్, నాటో వెనుకగల శక్తులు నిర్వహించాయని పాడ్గోర్నీ స్పష్టంచేశారు.

"సైప్రస్ ప్రజలకే తమ భవిష్యత్తు నిర్ణయించుకునే అధికారం వున్నది. స్వాతంత్ర్యానికి వారు జరిపే పోరాటానికి సోవియట్ పూర్తి తోడ్పాటు సహాయం వుంటుంది."

గ్రీక్ అధికారుల తొలగింపు

సైప్రస్ నేషనల్ గార్డునుండి

బ్రసెల్స్, జులై 19

వచ్చే కొద్ది రోజుల్లో సైప్రస్‌లో వున్న తమ అధికారుల స్థానే కొత్తవారిని నియమించడం ప్రారంభం అవుతుందని గ్రీక్ ప్రభుత్వం హామీ యిచ్చిందని నాటో కూటమి ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియ చేశారు.

ఉత్తరఅట్లాంటిక్ మండలి సమావేశంలో నాటోలోని గ్రీక్ శాశ్వత ప్రతినిధి యాంగెలాస్ కోరోవస్ ఒక ప్రకటన చేశారని ఈ ప్రతినిధి చెప్పారు.

సైప్రస్‌లోని నేషనల్ గార్డులోని గ్రీక్ అధికారుల స్థానే కొత్తవారిని నియమించే విషయంపై గ్రీక్ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఈ నాటోమండలి సమావేశంలో కోరోవస్ ప్రకటించారని ఈ ప్రతినిధి అన్నారు.

10 వేలమంది వున్న నేషనల్ గార్డులో 650 మంది గ్రీక్ ఆఫీసర్లు ప్రస్తుతం వున్నారని చెప్పారు.

విల్సన్ ఆందోళన

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ పార్లమెంటులో ప్రసంగిస్తూ సైప్రస్ ఘటనలపట్ల ఆందోళన ప్రకటించారు.

రేపు ప్రారంభం అయ్యే ఐ. రా. స. భద్రతా సంఘ సమావేశంలో తమ దేశం క్రియాశీలమైన పాత్ర వహిస్తుందని 1960 ఒప్పందాన్ని సంరక్షించే దేశంగా నిర్వహించవలసిన పాత్రగూడా తమ దేశానికి వున్నదని అన్నారు.

హెల్త్ కార్మికులకు 4 వ తరగతి ఉద్యోగుల స్థాయి

హైదరాబాదు, జులై 19

మున్సిపాల్టీలలో పనిచేసే పబ్లిక్, నాన్ పబ్లిక్ హెల్త్ వర్కర్లను నాల్గవతరగతి ఉద్యోగులుగా గుర్తించినందువల్ల అయ్యే అదనపు వ్యయంలో 50 శాతాన్ని మున్సిపాల్టీలు భరించాలనే విషయాన్ని పరిశీలించడం జరుగుతున్నదని నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో మున్సిపల్ శాఖమంత్రి శ్రీ తల్లా సుబ్బారాయుడు తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. సన్యాసిరావు ప్రశ్నకు సమాధానమిస్తూ, పబ్లిక్ హెల్త్, నాన్‌పబ్లిక్ హెల్త్ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని 1970 మార్చిలో అన్ని మున్సిపాల్టీలకు తెలుపపరచటం జరిగిందని, నామమాత్రపు ఆర్థిక పరిస్థితివల్ల దీనిని ఒక్క మున్సిపాలిటీకూడా అమలు పరచలేదని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

మున్సిపాలిటీలకు 50 శాతం సబ్సిడీ నిచ్చే విషయాన్ని ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

పునరావాసం

నెల్లూరుజిల్లా శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగకేంద్రాన్ని నెలకొల్పినందువల్ల నిర్వాసితులైన కుటుంబాలవారికి పునరావాసం కల్పించేందుకు కొవ్వూరు తాలూకా వాయూరు, తలమంచిలోనూ, సూళ్ళూరుపేట తాలూకా నెల్లిపల్లి, నెయిలిమిడి, అగ్రహారం లోనూ రాష్ట్రప్రభుత్వం పునరావాస కేంద్రాలను ప్రారంభించిందని నేడు శాసనసభలో ప. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు చెప్పారు.

మొత్తం 2064 కుటుంబాలకుగాను 981 కుటుంబాలవారు. రు. 500 గ్రాంటు తీసుకొని వారంతటవారే పరిష్కరించుకున్నారని అన్నారు.

ప్రభుత్వం నెలకొల్పిన పునరావాస కేంద్రాలద్వారా మరో 678 కుటుంబాలు సమస్య పరిష్కరించబడిందని ఆయన చెప్పారు. ఈ కుటుంబాల వారికి గృహనిర్మాణానికి ఒక్కొక్కరికి రు. 100 గ్రాంటు, ఉచితంగా యిళ్ళ స్థలం, 2½ ఎకరాలనుంచి 5 ఎకరాల వరకు సాగుకు లాయకైన భూమి వీరి కివ్వబడింందని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మంచికంటి నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం చెప్పారు.

రు. 500 లను ఇవ్వటంలో కొలంనాటి రూపాయి విలువ 30 పైసలకు పడిపోయిన దృష్ట్యా యీ రేటును రు 1500 లకు పెంచవలసిందిగా శ్రీ సన్యాసిరావు [కమ్యూ] కోరారు.

ఈ రేటును కనీసం రు. 1000 లకైనా పెంచవలసిందిగా శ్రీ నాగిరెడ్డి కోరారు.

ఎక్కువ నష్టపరిహారంకోసం కేంద్రంపై వత్తిడిచేయడం జరుగుతున్నదని శ్రీ వెంకటరావు చెప్పారు.

ఈ కేంద్రాలకు లిఫ్టు ఇరిగేషన్, విద్యుత్ సరఫరా కల్పించే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నవని శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

పశ్చిమదేశాలపై ప్రావ్దా విమర్శ

మాస్కో, జులై 18

సైప్రస్ సైనిక కుట్రలో నాటో కూటమికి పాత్ర వున్నదని సోవియట్ యూనియన్ నేడు తీవ్రంగా విమర్శించింది.

సైప్రస్‌లో తక్షణం విదేశీ జోక్యానికి స్వస్తి చెప్పాలని కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా డిమాండ్ చేసింది.

ఐరాస భద్రతాసంఘ చర్చను ప్రావ్దా ప్రస్తావిస్తూ ఈ ప్రపంచసంస్థ ఏచర్యనూ తీసుకోకుండా పశ్చిమ దేశాలు అడ్డుపడుతున్నాయని విమర్శించింది.

సైప్రస్ నుండి గ్రీస్ సైనిక అధికారులను ఉపసంహరించాలనీ అధ్యక్షునిగా మకారియోస్‌ను వుండాలని డిమాండ్ చేసింది.

సన్నాహాలు

ఏథెన్స్, జులై 18

గ్రీక్ సాయుధ బలగాలు సర్వసన్నద్ధంగా వున్నాయి టర్కీ, సైప్రస్‌కు ఎదురుగా వున్న మధ్యధరాసముద్రం రేవులకు తన బలగాలను తరలించింది.

సైప్రస్‌కు చేరువలో గ్రీక్ యుద్ధనౌక వున్నది.

గ్రీక్ మంత్రివర్గ సమావేశం జరిగింది. అయితే ఎలాంటి ప్రకటనా విడుదల కాలేదు.

సిస్కో లండన్ రాక

లండన్, జులై 18

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ దూత జోసెఫ్ సిస్కో ఈరోజు లండన్ వచ్చారు. సైప్రస్ పరిస్థితులపై బ్రిటిష్, టర్కీ నాయకులతో చర్చలు జరుపుతారు.

గ్రీస్ తోడ్పాటుతో కుట్ర చేసిన సైనిక ముఠామీదటర్కీ బలప్రయోగం చేయకుండా నివారించడానికి సిస్కో ప్రయత్నించవచ్చునని యు. ఎన్. ఐ. కథనం.

భద్రతా సంఘం సమావేశం ఏర్పాటు

ఐ. రా. స, జులై 19

సైప్రస్ అధ్యక్షుడు ఆర్చి బిషప్ మకారియోస్ చెప్పినదాన్ని వినేందుకు భద్రతా సంఘం సమావేశాన్ని అధ్యక్షుడు జావియర్ పెరెజ్ [illegible] ఏర్పాటు చేశారు.

మకారియోస్‌ను వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన సైనిక ముఠా ప్రతినిధిని [illegible] ఏను వినాలా, వద్దా అని [illegible] యించేందుకు భద్రతా [illegible] ప్రతినిధులు [illegible] చేసమవుతున్నారు.

విశాలాంధ్ర

1974 జూలై 20 శనివారం

విజయవాడ-గూడూరు రైల్వే విద్యుద్దీకరణకు స్వస్తి?

విజయవాడ-మద్రాసు రైల్వే లైను విద్యుద్దీకరణ పథకంలో భాగమైన విజయవాడ-గూడూరు విద్యుద్దీకరణను నిధులు కొరత మూలంగా దాదాపు నిలిపి వేయనున్నట్లు రూఢిగా తెలుస్తోంది.

ఇదివరకే బీబీనగర్-నడికూడి రైల్వే లైను నిర్మాణాన్ని వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తతోపాటు ఈ వార్త కూడా నిజమైతే దక్షిణమధ్య రైల్వేలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు అభివృద్ధి పథకాలన్నిటికి స్వస్తి జరుగుతున్నట్లే భావించాలి.

విజయవాడ - మద్రాసు రైల్వే లైను విద్యుద్దీకరణ ప్రాజెక్ట్ ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలో నెలకొల్పకుండా మద్రాసుకు తరలించాలని పెద్ద ప్రయత్నం జరిగింది. ఎంతో ఆందోళన జరిపిన మీదట విజయవాడలో ప్రధాన కార్యాలయాన్ని పెట్టడానికి రైల్వేబోర్డు అంగీకరించింది.

కాని ఆ తరువాత ఈ కార్యాలయాన్ని రెండుగా చీల్చి ఒక భాగం మాత్రమే విజయవాడకు యివ్వడం జరిగింది. 1967లో ఈ పథకం గురించి పరిశీలన జరిపితే 1972లో కాని మంజూరు చేయలేదు. మంజూరై పని మొదలు పెట్టినపుడు రు. 33 కోట్ల వ్యయంతో పూర్తిచేయాలని అంచనా వేశారు. యిందులో విజయవాడ-గూడూరు విద్యుద్దీకరణకు రు. 22 కోట్లు అవుతుందని అంచనా. కాని అన్నిటి ధరలు పెరగడంతో యిప్పుడు మొత్తం పథకానికి రు. 40 కోట్లు అవుతుందని సవరించబడిన అంచనాలనుబట్టి తెలుస్తోంది.

అనుకున్న గడువులో ఈ పథకాన్ని పూర్తి చేయకపోవడంవల్ల యిప్పటికే వ్యయం ఇంత పెరిగితే ఇకముందు మరింత ఎక్కువ వ్యయం కాగలదే కాని తగ్గదు.

విజయవాడ - గూడూరు విద్యుద్దీకరణకు కావలసిన సిమెంటు, ఉక్కు అవసరాల్లో 80 శాతం అప్పుడే సేకరణ జరిగింది. ఓవర్ హెడ్ నిర్మాణ సామగ్రి, సబ్ స్టేషన్‌ల నిర్మాణం తదితర నిర్మాణాల సామగ్రికి కాంట్రాక్టులు యివ్వడం పూర్తి అయింది. లోకోషెడ్, తదితర కార్యాలయాల నిర్మాణం జరుగుతూంది. పందలకొలది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇట్టి పరిస్థితిలో ఈ పథకాన్ని నిలుపుజేయడం అంటే విపరీతమైన నష్టమేగాక, ఏటా నాల్గయిదు కోట్లు పొదుపు అయ్యే అవకాశం పోతుంది. అనేకమందికి నిరుద్యోగం ఏర్పడుతుంది.

ఈపథకాన్ని సగంలో వాయిదా వేయడానికి జరుగుతున్న ప్రయత్నం ఏవిధంగా చూసినా ఆంధ్రప్రదేశ్ లో రైల్వేల అభివృద్ధికి తీరని అన్యాయం చేయడమే కాగలదు.

గడిచిన 27 సంవత్సరాలలో రాష్ట్రంలో ఒక్క మైలు కొత్త రైల్వేలైను నిర్మించలేదు, సరికదా యిప్పుడీ విద్యుద్దీకరణ పథకాన్ని కూడా వాయిదా వేయడం అంటే కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ సమానాభివృద్ధి గురించి చెప్పే కబుర్లన్నీ కేవలం బూటకమని అనుకోవలసి ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలు వెంటనే కేంద్రంపై తగు వత్తిడి తీసుకొనివచ్చి నడికూడి-బీబీనగర్ రైల్వే లైన్ నిర్మాణాన్ని, విజయవాడ-గూడూరు రైల్వే విద్యుద్దీకరణను అమలు జరిపించుకోవాలి.

ఎరువులు దొంగ రవాణా: లారీ పట్టివేత

తాడేపల్లిగూడెం, జూలై 19

గత రాత్రి ఎరువులను దొంగరవాణా చేస్తున్న ఒక లారీని పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కాళ్ళ వెంకటరావు ఆధ్వర్యంలో పట్టుకొని పోలీసులకు అప్ప జెప్పారు.

ఈ లారీలో 180 బస్తాల ఎరువులు ఉన్నాయి. ఈ విషయం ప్రస్తుతం ఇక్కడ క్యాంప్‌లో ఉన్న కలెక్టరుకు కూడా తెలియజేయబడింది.

పరారు ఆసామి శ్రీ రామకోటయ్యను, పెంటి ఈశ్వరరావును, లారీ డ్రైవర్‌ను, క్లీనరును కస్టడీలో ఉంచారు.

అంతకు ముందు ఈ ఎరువుల లారీతో పాటు వస్తున్న బియ్యం లారీని తాడేపల్లిగూడెం ఎ. సి. టి. వో. పట్టుకొని [illegible] రూ. 14,000 తీసుకొని సాయంత్రం వేళవరకు ఆపి తరువాత వాపిసు పోనిచ్చారు. ఎరువుల లారీని మాత్రం పట్టుకున్నారు.

రాష్ట్రపతి బెంగుళూరు ఆగమనం

బెంగుళూరు, జూలై 19

రెండు రోజులపాటు అధికారికంగా పర్యటించడానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు కర్ణాటక గవర్నర్ శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, బెంగుళూరు మేయర్ శ్రీ టి. డి. నాగన్న, కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బసప్ప, ఇతర రాష్ట్ర మంత్రులు, స్పీకర్ ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు.

సైప్రస్‌కు గ్రీకు సైన్యాలు

టర్కీ ప్రధాని విమర్శ

లండన్, జూలై 18

గ్రీకు ప్రభుత్వం నౌకల్లోనూ, విమానాల్లోనూ సైప్రస్‌కు అదనపు సైన్యాలు పంపుతున్నదని ప్రస్తుతం ఆ ప్రాంతంలో తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందని టర్కీ ప్రధాని బులెంట్ ఎసెవిట్ నేడు విమర్శించారు.

మకారియోస్ న్యూయార్క్ రాక

తొలగించబడిన సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నేడిక్కడ నుండి బయలుదేరి భద్రతామండలి సమావేశంలో పాల్గొనేందుకు న్యూయార్కు చేరుకున్నారు.

తాను బ్రిటిష్ అధికారులతో జరిపిన చర్చలపట్ల ఆయన సంతృప్తి ప్రకటించారు.

మకారియోస్ అనుయాయుల వేట

నికోసియా, జూలై 18

తిరుగుబాటు సైనిక ముఠా నాయకత్వాన సైప్రస్ అంతటా మకారియోస్ అనుయాయులను ఎక్కడపడితే అక్కడ అరెస్టు చేస్తున్నారు.

గత సోమవారంనుంచి యిప్పటికి 1000 మందికిపైగా వామపక్షాలకు చెందిన కార్యకర్తలను, మకారియోస్ అనుయాయులను నిర్బంధించారు.

సైనికులు అన్ని ఆస్పత్రుల్లోనూ గాలించి అరెస్టులు జరిపారు.

కాశ్మీరు రాజకీయ వాతావరణంలో మార్పు

కాశ్మీరు రాజకీయ వాతావరణంలో మార్పు వస్తోంది మంచికే ఆ మార్పు వస్తోందని చెప్పుకోవచ్చు. కొన్ని ఏళ్ళ క్రితం ఎడమొహం పెడమొహంగా వున్న వాళ్ళ మధ్య సమాధానానికి సహకారానికి ఆస్కారం కనిపిస్తోంది. ఇటీవల నా కాశ్మీరు పర్యటన సందర్భంగా షేక్ అబ్దుల్లా, ముఖ్యమంత్రి సయ్యద్ మీర్ ఖాసిం తోబాటు పలువురు ప్రముఖ వ్యక్తులను చూసిన పిమ్మట నాలో ఏర్పడిన అభిప్రాయమిది. ఇప్పుడే ఖచ్చితమైన నిర్ణయాలుగా ఏమీ చెప్పలేనుగాని, ఆహ్వానించదగిన సూచనలు మాత్రం కనిపిస్తున్నాయి.

షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్‌బేగ్‌లతో ఒక వంకా, కేంద్ర ప్రభుత్వంతో మరొక వంకా జరుపుతున్న చర్చలను గురించి మాట్లాడినంతగా శ్రీనగర్‌లో యీనాడు మరే యితర అంశంపైనా చర్చ జరగడం లేదు.

ఈ చర్చల పర్యవసానం ఏమి కాబోతున్నదన్న విషయమై యిప్పుడే చెప్పేందుకు ఎవ్వరూ సిద్ధంగా లేరు. అయితే, చివరకి చర్చలు ఫలవంతం కావచ్చునని షేక్ అబ్దుల్లా "ప్రధాన ప్రజా ప్రవాహంలోకి" మళ్లీ రాబోతున్నారన్న భావం మాత్రం ప్రజల్లో నాటుకుంది.

చాలకాలంగా ఎగుడు దిగుడుగా సాగుతున్న కాశ్మీర్ రాజకీయ జీవితం మళ్ళీ తిరిగి గాడిలో పడటానికి, ఇప్పుడిక ఎక్కువకాలం పట్టదని కొన్ని వర్గాలు భావిస్తున్నాయి. ఈ భావన పూర్తిగా ఆధార రహితమైనది కాదు.

ప్రాతిపదిక సత్యం

షేక్ అబ్దుల్లాతో రెండేళ్ళక్రితం సంప్రదింపులు ప్రారంభమైనప్పట్నుంచీ, కాశ్మీరు సమస్యకు అంగీకృత పరిష్కారాన్ని కనుగొనాలన్న ఆతృత ఆయనలో కనిపించింది. కాశ్మీరు భారత యూనియన్ అంతర్భాగమన్న అంశంపై పేచీపెట్టడం లేదు. ఆ విషయంలో చర్చలేమీ జరగడములేదు. నిజానికి, ఇటీవలి కాలంలో షేక్ అబ్దుల్లా చేసిన అనేక బహిరంగ ప్రసంగాలు, ఈ యథార్థాన్ని కాశ్మీరు ప్రజల బుర్రల్లోకి చొప్పించడానికే ఉద్దేశించబడ్డాయి.

రెండు దశాబ్దాలుగావున్న జమ్మూ-కాశ్మీర్ అనిశ్చిత అసాధారణ పరిస్థితులను చక్కదిద్దేందుకు తను సిద్ధంగావున్నానన్న విషయాన్ని కేంద్రం కూడా షేక్ అబ్దుల్లాకు నచ్చచెప్ప గలిగింది. ఈ అనిశ్చిత పరిస్థితి వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాన్ని నష్టపరిచిందని కూడా కేంద్రం గ్రహించింది.

ఇరు పక్షాల మధ్య, కొన్ని నిశ్చితమైన అభిప్రాయ భేదాలున్నప్పటికీ, యిరు పక్షాల చిత్తశుద్ధి కూడా అనుమాన రహితమైనదే. ఇంతవరకు అభిప్రాయ భేదాలను తప్పుకోకుండా వాటిని పరిష్కరించుకోవడంపైననే ఎక్కువ పట్టుదల కనిపించింది. అది సక్రమమే కూడా.

ఏదేమైనా గత నెల కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ మహాసభ 1500 మంది ప్రతినిధులతో జరిగింది. మహాసభలో మిర్జా అఫ్జల్ బేగ్ అధ్యక్షోపన్యాస ధోరణి కూడా కొత్త తీరులో సాగింది. వీరిలో అత్యధిక సంఖ్యాకులు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు.

"...చిరకాలంగా నయంకాకుండా కెలక వేస్తూ ఉండిపోయిన గాయంలా వుంది. కాశ్మీరు రాజకీయ పరిస్థితి. దీన్ని మాన్చి దానికి ప్రధానికూడా ఆతృతచూపుతున్నారు. షేక్ సాహెబ్ త్వరలోనే ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనగలడని ఆశిస్తున్నాం. అలాకనుగొనాలనే, దాన్ని మీ ఆమోదముద్ర కోసం షేక్‌సాహెబ్ మీ ముందుంచుతారు"

ప్లెబిసైట్ ఫ్రంట్ వేదిక మీద [illegible] గతంలో ఎన్నడూ ఇటువంటి [illegible] జరగలేదు. ఇదివరకట్లా (ప్లెబిసైట్) ప్రజాభిప్రాయ సేకరణ ఒక్కటే పరిష్కారమన్న మాట ఒత్తి చెప్పేవారు ఇప్పుడలా కాకుండా "ప్రజాభీష్టాన్ని తెలుసుకొనేందుకు న్యాయమైన యిటువంటి ఏర్పాటు చేసినా [illegible] కూడా ప్రయత్నించాలన్న" ధోరణి వ్యక్తమైంది.

బేగ్ తన ప్రసంగంలో పాకిస్తాన్, తన ప్రజలపై అమలు జరుపుతున్న నిర్బంధ కాండను విరసించి, ఆజాద్ కాశ్మీర్ అని పిలవబడే ప్రాంతం కాశ్మీర్ కే చెందుతుందని నొక్కిచెప్పాడు. ఈ విషయంలో పాకిస్తాన్ వాదాన్ని ఖండించాడు. మహాసభలో ఏ కొద్దిమందో కేంద్రంతో జరిపిన చర్చల్లో బేగ్ దృక్పథాన్ని వ్యతిరేకించి యుండవచ్చునేమోగాని, అత్యధిక సంఖ్యాకులు దాన్ని బలపరిచారు.

జమ్మూ - కాశ్మీరుకూ - కేంద్రానికీ మధ్య సంబంధాలెలా వుండాలన్న కీలక సమస్య విషయంలో ప్లెబిసైట్ ఫ్రంట్ తీసుకున్న వైఖరిపట్ల ముఖ్యమంత్రి మీర్ ఖాసింతోబాటు కాంగ్రెస్ వర్గాలు తృప్తి ప్రకటించాయి.

అయితే, యింతమాత్రాన, షేక్ అబ్దుల్లా అనుచరులందరూ కూడా యీ విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చారనుకోవడానికి వీల్లేదు.

అలా అనుకొంటే, పొరపాటే అవుతుంది. అయితే, ఆయన అనుచర వర్గంలో బలమైన విభాగం కేంద్రంతో అవగాహనకు అనుకూలంగా వుంది. ప్లెబిసైట్ ఫ్రంట్ మహాసభ యిందుకు చక్కని నిదర్శనం

అయితే, యీ పరిణామం కరుడుగట్టిన మతవాదులను భారత వ్యతిరేకులను చీకాకు పరచింది. ఒక వంక ప్లెబిసైట్ ఫ్రంటు మహాసభ జరుగుతూండగానే మరోవంక శ్రీనగర్ లో కొందరు విద్యార్థులు షేక్ అబ్దుల్లాకు వ్యతిరేకంగా "షేక్ అబ్దుల్లా మా నాయకుడు కాదు, కాశ్మీర్ సమస్యకు ప్రజాభిప్రాయసేకరణ ఒక్కటే పరిష్కార మార్గం. షేక్ సాహెబ్ ఇండియా బుట్టలో పడిపోయాడు" అంటూ నినాదాలిస్తూ అల్లరి చిల్లర ప్రదర్శనకు పూనుకున్నారు.

విచ్ఛిన్న శక్తులు

అటువంటి ముఠాల వెనుక వున్నది, జమాయత్-ఎ-ఇస్లామీ, మీర్ వైజ్ మౌలానా ఫరూక్‌కు సంబంధించిన అవామీ కార్యాచరణ కమిటీ. అవి ప్లెబిసైట్ డిమాండును బలపరుస్తున్నాయి.

కాశ్మీర్ లోయలో యీ విచ్ఛిన్న, మతవాద శక్తులతో జనసంఘం కలిసి పనిచేస్తోంది. అదే జనసంఘం, జమ్మూలో, జాతీయ సమైక్యత పేర, మత విద్వేషాలను రెచ్చగొడుతోంది.

ప్రస్తుతం కాశ్మీరు నాయకులకూ కేంద్రానికీ మధ్య జరుగుతున్న సంప్రదింపులు జాతీయ సమగ్రత దృష్ట్యా జరుగుతున్నాయి. అయితే, జనసంఘం దృష్టిలో జాతీయ సమగ్రతకు పూర్తిగా వేరే అర్థం వుంది.

జనసంఘం యిటీవల కాలంలో "ముస్లిముల భారతీయకరణ"ను గురించి ఎక్కువగా మాట్లాడటం లేదు. కాని, జమ్మూ, కాశ్మీరులో మాత్రం జనసంఘం అనుసరిస్తున్న మాటల విధానం సరిగా యిదే.

స్వార్థ ప్రయోజనాలు

దురదృష్టవశాత్తూ కొందరు కాంగ్రెస్ వాదులు కూడా షేక్‌తో అనైక్యతకు పూర్తిగా తలపడుతున్నారు. వీళ్ళని పీడించేదల్లా తమ హోదాలు, పదవులు మాత్రమే. ఆ పదవులు అక్రమమార్గాన సంపాదించుకున్నవి కావు. అయితే, కేంద్రం ఐక్యతా ప్రతిపాదనకు అనుకూలంగావుండ [illegible], వీళ్ళు ఉక్కిన పేలాల వడివుండాల్సి వస్తోంది. అందుకని వీరి కొందరు కార్యక్రమానికి పూనుకొన్నారు వీరు.

శ్రీ భూపేష్ గుప్తా

అయితే యీ పెద్దమనుష్యుల్లో చాలమంది, కాశ్మీరీ రాజకీయ జీవితంలో వచ్చే పోయే వ్యాంతాలేగాని స్థిరంగా నిలబడే వారు కాదు. కేంద్ర మిచ్చే పదవి దుర్వినియోగం ధారాళంగా జరుగుతోంది. యుద్ధానంతర పరిస్థితి అవినీతిపరులకు కల్పతరువులా వుంది. అందుచేత, యీ సంభాషణల విజయవంతం కావడం వాళ్ళకి యిష్టంలేదు.

సి. బి. ఐ. బెడద

కాశ్మీర్‌లో సి.బి.ఐ. (కేంద్రగూఢచారి శాఖ) ఒక పెద్ద బెడదగా తయారైంది. ఉన్నత స్థానాల్లో వున్న వ్యక్తులు సైతం సీఐడిని చూసి భయపడాల్సి వస్తోంది. వాళ్ళొక ద్వంద్వ ప్రభుత్వంగా తయారయ్యారు. న్యూఢిల్లీ నుంచి తమకు లభించే మద్దతు ప్రాపకంతో, [illegible], అనేక విషయాల్లో వేళ్ళు పెడుతూంటారు.

వాళ్ళలో కొందరు కేంద్రం యొక్క రాజకీయ వైఖరికి విరుద్ధంగా వ్యవహరించడానికి, ప్రస్తుతం న్యూఢిల్లీ, షేక్ అబ్దుల్లాకు, ఆయన అనుచరులకు మధ్య జరుగుతున్న సంభాషణలకు సైతం వ్యతిరేకంగా వ్యవహరించడానికి వెనుదీయడంలేదు.

సి. బి. ఐ. కి చెందిన కొందరువ్యక్తులు ప్రధానికీ, షేక్ అబ్దుల్లాకు మధ్య ఒప్పందం కుదరరాదని వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది.

పోతే, సి. బి. ఐ. వ్యవహారం రాష్ట్రమంతటా దీని కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. కాశ్మీరు ధర్తి అన్న పుస్తకం రెండవ ముద్రణలో ఒకానొక [illegible] పుట్టిన వేదీ మొదటి ముద్రణ అచ్చయిన ఒక సంవత్సరం అయిందే తప్పు పడింది. దాన్ని ఆసరాగా తీసుకొని, మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం జరిగింది. అప్పుడేలో సి. బి. ఐ. అదృశ్య హస్తం ఉండే ఉండాలి సి. బి. ఐ. విద్రోహ చర్యల విరోధం పట్ల అధికారులు తగిన మెలకువ చూపుతున్నట్లు లేదు.

ఈ సంభాషణలు పొడిగించబడితే తమ విద్రోహ కార్యకలాపాలకు తగిన వ్యవధి లభిస్తుందికదా అని, మతమౌఢ్యం కలవాళ్ళు, జాతి వ్యతిరేక శక్తులూ ఎదురు తెన్నులు చూస్తున్నట్లు కనిపిస్తుంది. షేక్ అబ్దుల్లాతో సరుపాటు చేసుకొంటే, ఉద్యమం లేవదీస్తామనీ జనసంఘం బెదిరిస్తోంది. "వలంటీర్లను" కూడా చేర్చుకుంటోంది. సిమ్లాలో ప్రధాని ఇందిరా గాంధీ, భుట్టోల మధ్య రహస్య ఒప్పందం జరిగిందని ఎ. బి. వాజ్‌పాయ్ ఆరోపిస్తున్నారు.

త్రిప్రమేయ అంశాలు

ఇటువంటి ముఖ్యమైన రాజకీయ, రాజ్యాంగపర అంశాలు ఆదరాబాదరా పరిష్కరింపబడటం మంచిదికాదు. అయితే అనవసరజాప్యం జరిగితే నష్టం కలగవచ్చు, విరుద్ధశక్తులకి దారితియ్యవచ్చునన్న విషయాన్ని గుర్తుంచుకోవడం ఎంతైనా అవసరం.

ఇంతకీ, యీ కీలకమైన వ్యవహారాన్ని, అత్యున్నత స్థాయిలో, ప్రధాని ఇందిరాగాంధీ, షేక్ అబ్దుల్లాలు తేల్చుకోవాలి.

ఒక్కసారి అది జరిగితే, మిగిలిన వివరాలంతా తేలికగా పూర్తవుతుంది.

షేక్ అబ్దుల్లా, అఫ్జల్‌బేగ్‌లు అంటూండే "స్వయంప్రతిపత్తి పరిమాణం" అన్నదే కీలక [illegible] ఉంటుందంటారు. షేక్ అబ్దుల్లా, వాళ్ళ దృష్టిలో ఆనాటి పరిస్థితులు, యిప్పుడు నిలవను కొట్టిపోయాయంటారు. రాజ్యాంగ పత్రంలోని 370వ నిబంధనను, [illegible] పోనీయరాదంటారు.

అతిపెద్ద అడ్డంకి

బహుశా యిదే అన్నింటికంటె పెద్ద అడ్డంకి. గత 21 ఏళ్ళలోను జరిగిన మార్పుల విషయంలో యితరులకు వేరే అభిప్రాయం వుంది. 1953 కి తిరిగి పోవడమంటే మిగతా దేశంతో కాశ్మీర సమైక్యమయ్యే దిశగా సాధింపబడినదంతా మళ్ళీ వెనక్కి పోవడమే నని వారు వాదిస్తున్నారు.

షేక్ అబ్దుల్లా కోరుతునే మేరకు వెళ్ళడానికి వారు సిద్ధపడక పోవచ్చు. అయితే, ప్రస్తుత స్థితి యథాతథంగా కొనసాగాలని మాత్రం వారు కోరరు.

1952 నాటి ఢిల్లీ ఒప్పందానికి ప్రస్తుత పరిస్థితికి మధ్య [illegible] మనకు తెలియ సంప్రదింపులు జరిపేటప్పుడు వారే స్వయం వేరూ, [illegible] స్వయం వేరూ.

ఈ సందర్భంగా, రాజ్యాంగపరమైన అంశాలు చర్చల్లో ప్రాధాన్యం వహిస్తున్నాయి. వివరం 352వ నిబంధన, రాష్ట్రపతి అత్యవసరాధికారాలు, సుప్రీంకోర్టు పరిధి ఎలెక్షను కమిషనర్, ఆడిటర్ జనరల్‌ల అధికార పరిమితులు, ఆర్థిక సమస్యలు మున్నగు అనేక సమస్యలున్నాయి.

షేక్ అనుచరులు: ఆయన అనుచరులు గాని [illegible] అనడంలేదు అయితే. ఢిల్లీ ఒప్పందానికి విరుద్ధంగా వీటన్నింటిని విస్తరింప చేశారనే వాళ్ళవాదన. వీటిలో కొందరివనీ, ప్రయోజకరమనీ అనుకునే వాటిని ఆమోదించడానికి వారు సిద్ధంగా వున్నారు.

కాగా, యీ అంశాలను చారిత్రక సింహావలోకన దృష్ట్యానో, లేక కేవలం [illegible] దృష్ట్యానో కాకుండా, [illegible] బాగోగుల దృష్ట్యా పరిశీలించడం అవసరం.

రాష్ట్రపతి అత్యవసరాధికారాన్ని విషయం అన్నింటిలోకీ అత్యంత అభ్యంతరకరమైనదిలా కనిపిస్తోంది. పైనుండివచ్చే ప్రమాదం దృష్ట్యా రాష్ట్రపతి అత్యయిక పరిస్థితిని ప్రకటించడానికి షేక్ అబ్దుల్లాకు గాని, ఆయన అనుచరులకుగాని అభ్యంతరమున్నట్లు లేదు. అయితే, అధికారాలను, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించకుండా, అంతరంగిక భద్రతకోసం వినియోగించడంలోని ఔచిత్యంపట్ల మాత్రం వారికి కొన్ని బలమైన మినహాయింపులు వున్నాయి.

జమ్మూ - కాశ్మీర్ మంత్రి మండలి అధిపతిని ఢిల్లీ ఒప్పందం మేరకు ప్రధాన మంత్రి అనాలా, గవర్నరు అనే పదం వాడాలా, లేక వెనకటి మాదిరిగా సదర్ - ఇ - రియాసత్ పేరు వాడాలా - పేరుకు సంబంధించిన యిలాంటి చర్చలు కూడా జరుగుతున్నాయి.

[illegible] పెద్ద పని లేకపోయినా, కాశ్మీరులోని మత శక్తులతోను, విదేశీ భారత వ్యతిరేక శక్తులతోను [illegible] కనిపించి, [illegible] అయితే, గవర్నరు నియామకం అన్నది దాన్ని రాష్ట్రపతి జరిపినా, రాష్ట్ర శాసనసభ మేరకే జరగాలి.

జమ్మూ-కాశ్మీరులోని కాంగ్రెస్, ప్లెబిసైట్ ఫ్రంట్ వర్గాలు తమ సంస్థల భవితవ్యాన్ని గురించి ఆలోచనలో పడ్డాయి. ప్లెబిసైట్ ఫ్రంటు తన పేరును నేషనల్ కాన్ఫరెన్సుగా మార్చుకోవాలన్న సూచన ఒకటుంది. అయితే, ప్లెబిసైట్ ఫ్రంటుకు చెందిన వారు రెండు సంస్థలూ 1953 తర్వాత ఏర్పడ్డాయి కాబట్టి, వీటి భవితవ్యాన్ని గురించి విడివిడిగా కాకుండా, కలసి కూర్చొని నిర్ణయించుకోవాలని ప్రతిపాదిస్తున్నారు.

ప్రస్తుతంలో తమ సంస్థను రద్దు చెయ్యడమన్న ప్రశ్నే లేదని కాంగ్రెస్‌వాదు లభిప్రాయ పడుతున్నారు. ఒక అవగాహన ఏర్పడిన తర్వాత కాంగ్రెస్‌వాదు, షేక్ అబ్దుల్లా అనుయాయులూ తేలికగా కలసి పనిచెయ్యగలుగుతారని, కాగా, మారిన పరిస్థితిలో ప్లెబిసైట్ ఫ్రంట్ అనేదే కొనసాగాల్సిన అవసరం ముందరనని కాంగ్రెస్‌వాది భావన.

షేక్ అబ్దుల్లా ధోరణి

ఎప్పటికోయి ఆ కొత్త వ్యవస్థలో షేక్ అబ్దుల్లా స్థానాన్ని గురించి ఎవరికీ ఏమీ సందేహమూ లేదు.

పరిస్థితులన్నింటిని చక్కదిద్దేందుకూ రాష్ట్ర వ్యవహారాల నిర్వహణలో తమకూ భాగస్వామ్యం ముందని ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకూ, అవసరమైన అధికారాలన్నీ తనకి వుండాలని షేక్ అబ్దుల్లా తరుచూ అంటూ వుండటం అందరూ విన్నదే.

"ప్రజలను నచ్చచెప్పి వారిని నాతో నడవగల శక్తిని నాకిచ్చే ఒప్పందం కావాలి" అన్నారు షేక్ అబ్దుల్లా జూలై 7న శ్రీనగర్‌లో.

ప్రధాని మాటగా వచ్చిన జి పార్థసారథితో చర్చలు జరిపిన మీర్జా అఫ్జల్ బేగ్ "చర్చల్లో కొంత పురోగతివుంది" అని బహిరంగంగా చెప్పాడు. అలాగే షేక్ అబ్దుల్లాకూడా, తన శ్రీనగర్ ప్రసంగంలో, కేంద్రంతో తాము జరుపుతున్న చర్చలు "సున్నితమైన దశ"కు చేరుకున్నాయని ప్రకటించాడు.

సంభాషణలు ఏ దశలో వున్నప్పటికీ, ఎంతగా పురోగమించాయంటూ ఊహాగానాలు చేసేదానికంటె, జమ్మూ-కాశ్మీర్ రాజకీయ వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు, యీ సంభాషణ లెంతగా తోడ్పడ్డాయో గ్రహించడం అవసరం.

జాతీయ సమైక్యత, మత ప్రసక్తి రహితమైన లౌకిక ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా, [illegible] జమ్మూ - కాశ్మీర ప్రజాస్వామ్య ఉద్యమ [illegible] ఒక ఒప్పందం రూపొందడం అవసరం.

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలకు ఆర్థిక సంక్షోభం

అసెంబ్లీలో విద్యామంత్రి ఖండన

హైదరాబాద్, జూలై 19

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నవన్న వార్తను నేడు శాసనసభలో విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు ఖండించారు.

కేంద్ర, రాష్ట్రాల మధ్య వాటాల నిర్ణయం జరిగిన అనంతరం నిధులు విడుదల చేయబడతాయని కేంద్రం తెలిపిందన్నారు.

ఈ కళాశాలను పూర్తిగా కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సమీక్ష కమిటీ సిఫార్సు చేసిందని, ఈ సిఫార్సును రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమోదించిందని ఆయన చెప్పారు. అయితే అధ్యాపకులు, ఇతర విషయాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి గల సౌకర్యాలను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని ఆయన చెప్పారు.

ఈ విషయంలో కేంద్రం యింకా ఏ నిర్ణయానికి రాలేదని ఆయన తెలిపారు.

మైకా కార్మికుల పరీక్ష

టి. బి., సిలికోసిస్ వ్యాధులు [illegible] మొత్తం 3000 మంది మైకా కార్మికులకుగాను 1001 మందిని వైద్య బృందం పరీక్షించిందని కార్మిక మంత్రి శ్రీ [illegible] నేడు శాసనసభలో ప్రకటించారు.

వీరిలో 80 మంది టి. బి. కి గురయ్యారని అనుమానించబడుతుందన్నారు.

సిలికోసిస్ రోగుల సౌకర్యార్థం నెల్లూరులో మెడికల్ బోర్డును ఏర్పరచటం జరిగిందన్నారు.

జాతీయ రుణస్కాలర్‌షిప్‌లు

1973-74 సంవత్సరంలో కేంద్రం ఇవ్వవలసిన జాతీయ రుణ స్కాలర్‌షిప్‌లలో రు. 31.6 లక్షలు విడుదల కాలేదని నేడు శాసనసభలో విద్యామంత్రి శ్రీ మండలి తెలియచేశారు.

1972-73 సంవత్సరంలో రు. 40.68 లక్షలు మేరకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడినవన్నారు.

ఆర్థిక ఇబ్బందులవల్ల అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ స్కాలర్‌షిప్‌లలో కోత విధింపబడటం జరిగిందని కేంద్రం తెలిపిందన్నారు.

1972-73 సంవత్సరాంతం వరకు ప్రైవేట్ యాజమాన్యం క్రిందగల అన్ని జూనియర్ కళాశాలలకు గత సంవత్సరం ఫీజుల కాంపెన్సేషన్ గ్రాంట్‌లు మంజూరు చేయబడినవని ఆయన చెప్పారు.

పథకాలకు అనుమతి యిచ్చే విభాగం

శాసనసభలో మంత్రి బసిరెడ్డి వివరణ

హైదరాబాద్, జూలై 18

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పారిశ్రామిక కర్మాగారాల నిర్మాణానికి త్వరితంగా అనుమతించే విధంగా రాష్ట్రస్థాయిలో ప్రాజెక్టు క్లియరెన్స్ సెల్ నొకదానిని ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని నేడు శాసనసభలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి తెలియజేశారు.

పరిశ్రమలను నెలకొల్పేందుకు అవసరమైన వివిధ తరహాల మంజూరులను త్వరితం చేసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి

భారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు రాష్ట్రంలో పారిశ్రామిక సరళిని విశ్లేషించే నిమిత్తం జరిపిన సర్వే రాష్ట్రానికి ఉపయోగపడ వచ్చునని, ఆ నివేదిక త్వరలో విడుదల కావచ్చునని ఆయన అన్నారు.

రాష్ట్ర వాణిజ్య కార్పొరేషను ఏర్పాటు చేసినదృష్ట్యా, వాణిజ్య అభివృద్ధి శాఖను కొనసాగించడం అనవసరమని భావించడం [illegible] ఈ శాఖను రద్దుచేసి కార్పొరేషన్ దానికి బాధ్యతలను అప్పగించే ప్రతిపాదన పరిశీలనలో వుందని తెలిపారు.

ఆ వివరణ పత్రంలో ఈ క్రింది అంశాలు పేర్కొనబడ్డాయి:

1978-79 సంవత్సరం నాటికి సింగరేణి బొగ్గుగనుల ఉత్పత్తి 1 కోటి 20 లక్షల టన్నులకు పెంచుటకు అవసరమైన గనుల బొగ్గుగనుల విస్తరణ పథకం అమలుకు కేంద్రప్రభుత్వ సహాయానికి సంబంధించిన ఒప్పందంపై సింగరేణి కాలరీస్ కంపెనీ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇటీవల సంతకాలు జరిగాయి.

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్సులో స్కూటర్ల ఉత్పత్తి 1976 సంవత్సరంలో ప్రారంభం కావచ్చును. [illegible] ఉత్పత్తి చేయడం ప్రారంభించాయి.

ఇండో నిప్పన్ ప్రెసిషన్ బేరింగ్స్ కంపెనీలో సంవత్సరానికి 7 లక్షల నుండి 20 లక్షల బాల్ బేరింగులను ఉత్పత్తి చేయుటకు అవసరమైన విస్తరణ కార్యక్రమం కొనసాగుతుంది.

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటురంగాల్లో 12 [illegible] ఫ్యాక్టరీల ఏర్పాటుకు అవసరమైన లైసెన్సులు జారీ చేసే విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది.

రు. 4.26 కోట్ల వ్యయంతో [illegible] సహకార రంగంలో [illegible] ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోబడుతున్నాయి

రాష్ట్రంలో బొగ్గు ప్రాతిపదిక ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటుకు, కాస్టిక్‌సోడా, [illegible], చిన్న ఉక్కు కర్మాగారాలు లాంటి పరిశ్రమల లైసెన్సులు మంజూరు చేయాలని [illegible].

గనులు, ఖనిజాల విభాగం క్రింద ఖమ్మం జిల్లా మైలారంలో రాగి నిల్వలు వెలికి తీయుటకు రు. 1.6 కోట్లు మంజూరు చేయబడింది.

ఈ సంవత్సరం రాగి నిల్వలను వెలికి తీయడానికి అవసరమైన నివేదికను సిద్ధం చేయమని ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌ను ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్సు కోరింది. బేరియం, కెమికల్స్ ఉత్పత్తి కడప జిల్లా మంగంపేటలో [illegible] తయారు చేయడానికి [illegible] కార్పొరేషన్ అనుకుంటున్నది.

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట సమీపంలో ఉన్న నిల్వలనుండి [illegible] ట్రైపోలీ [illegible] ప్రతిపాదనపునుంది.

మాస్కోలో పాయ్ చర్చలు

మాస్కో, జూలై 18

భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ సోవియట్ విదేశీ ఆర్థిక సంబంధాల మంత్రిత్వశాఖ స్టేట్ కమిటీ అధ్యక్షుడు సెమ్యోన్ స్కచ్‌కోవ్‌తో భారత్ - సోవియట్ వాణిజ్య, ఆర్థిక సహకారంపై చర్చలు జరిపారు.

భారత సోవియట్ సహకారం ఈ మధ్య కాలంలో అపూర్వమైన స్థాయికి పెరిగిందని శ్రీ పాయ్ టాస్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

సోవియట్ సహాయంతో [illegible] ఆయన అన్నారు.

రాష్ట్రంలో పర్యటనకు శ్రీ కొడియన్ రాక

విజయవాడ, జూలై 19

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొడియన్ తమ ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంలో ఇక్కడకు ఈ నెల 17నవచ్చారు. రైల్వేస్టేషన్‌లో ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొండ్రు సుబ్బారావు (ఎం.ఎల్.సి.) రాష్ట్ర కార్యదర్శి వర్రా జె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి స్వాగతం పలికారు.

కూలిరేట్ల పెంపుదల సమస్యపై దేశవ్యాపితంగా నడుపుతున్న ఉద్యమ సందర్భంగా ఆయన ఈ పర్యటనకు వచ్చి యున్నారు.

ఈ సందర్భంగా ఈ నెల 17 వ తేదీ సాయంకాలం కంకిపాడులో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశంలో పాల్గొని పోరాటంలో పాల్గొన్నవారి అనుభవాలను స్వయంగా అడిగి తెలుసుకొన్నారు.

ఈడుపుగల్లులో ఘనస్వాగతం

ఈడుపుగల్లు వ్యవసాయ కార్మికులు శ్రీ కొడియన్, శ్రీ కొండ్రు సుబ్బారావులు తమ గ్రామం వచ్చిన సందర్భంగా డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా ఎదురేగి ఘనస్వాగతం పలికారు.

ఆ రాత్రి అక్కడే హరిజనవాడలో జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ బొడ్డు దేవసుందరం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ కొడియన్ వ్యవసాయ కూలిరేట్ల సమస్య, కేరళలో వ్యవసాయ కార్మికులు సాధించిన విజయాలు దేశవ్యాపిత ఉద్యమం గూర్చి మాట్లాడారు.

ఇటీవల [illegible] హరిజనులపై జరిగిన దౌర్జన్యకాండను స్వయంగా పరిశీలించేందుకు అక్కడకు వెళ్ళారు.

9 బస్తాల బియ్యం వెలికితీత

భద్రాచలం, జూలై 19

భద్రాచలంలో కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, యువజన సమాఖ్య కార్యకర్తలు ఆకస్మికంగా దాడి [illegible] బియ్యాన్ని వెలికితీసి కిలో 1.10 కు చొప్పున అమ్మించారు.

[illegible] వెంకటరత్నం అనే వ్యాపారి వద్ద యీ బస్తాలున్నాయి. [illegible] వ్యవసాయ కార్మికులకు [illegible] వేతనం యివ్వాలని [illegible] ప్రదర్శనకు శ్రీ వై. శ్రీనివాసరావు, వి. [illegible], కన్నయ్య, వెంకటేశ్వరరావులు నాయకత్వం వహించారు. [illegible] 400 మంది పాల్గొన్నారు. బియ్యం [illegible]

అనధికార తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

విధానానికి తూట్లు పొడుస్తున్నారు. నటివరకు రైతులు కార్డులపై ఎరువులను నోచుకోలేదని విమర్శించారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం) ప్రభుత్వం దళారులకు సహాయం చేస్తూ వారిని [illegible] యీ తీర్మానాన్ని బలపరచదన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి (రి. ప) తీర్మానాన్ని బలపరుస్తున్నారు.

యస్. నారాయణరెడ్డి (కాం) తీర్మానాన్ని సమర్థించారు.

బద్దం ఎల్లారెడ్డి (కమ్యూనిస్టుపార్టీ) రైతుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారయింది. ధరలు అందకుండా పోయాయి. రైతుల రుణ భారాలను సర్వే చేయాలి. వారిపై యీ భారాలు అనేక రెట్లు పెరిగిపోయాయి.

టి. వెంకటరెడ్డి (ఇం): నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

సి. సన్యాసిరావు (కమ్యూనిస్టుపార్టీ): తెలంగాణలో గింజలు ఇంటికి రావడానికి రైతులపై వత్తిడులు వస్తున్నాయి. ప్రభుత్వం, [illegible] రైతుల గిట్టుబాటుధర [illegible] సమస్య సామాన్య ప్రజలకే కాకుండా దేశానికి ఉపయోగం అని చెప్పారు.

మంత్రి శ్రీ వెంకటరావు జవాబు చెప్పిన వెంటనే సభ రేపటికి వాయిదా పడింది.

అంతకుముందు శ్రీ అయ్యపరెడ్డి ప్రవేశపెట్టిన [illegible] సవరణను చర్చించడానికి సభ [illegible] అనుమతించింది.

ఢిల్లీలో ఆధునిక భూగర్భ రైల్వే

న్యూఢిల్లీ, జూలై 18

నగరంలో రవాణా రద్దీని తగ్గించేందుకు [illegible] ప్రయాణికులను త్వరితగతిన చేరవేసే పథకం కింద ఢిల్లీలో ఆధునిక భూగర్భ రైల్వే నిర్మించబడుతుంది.

ఇందుకు సంబంధించిన పథకాలను ఈ సంవత్సరం ఆఖరుకు రూపొందిస్తారు. వచ్చే సంవత్సరం నిర్మాణ కార్యక్రమం ప్రారంభించవచ్చు.

రాష్ట్రపతి ఎన్నికలు

సూర్జిత్ వివరణ

న్యూఢిల్లీ, జూలై 18

"మేము రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థినిగాని, జనసంఘ్ అభ్యర్థినిగాని బలపరచం" అని మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ యు. ఎన్. ఐ. విలేకరితో అన్నారు.

ఆ విలేకరి ఇంకా యిలా వ్రాస్తున్నారు: "[illegible] అభ్యర్థిని జనసంఘ్ బలపరిస్తే అది వారి విషయం. అయితే జనసంఘ్ తనకు యిష్టంవచ్చిన అభ్యర్థిని పోటీపెడితే మేము బలపరచం," అని ఆయన చెప్పారు.

ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రస్తావనను ఆయన తీసుక రాలేదు.

ప్రతిపక్ష పార్టీల అభ్యర్థిగా సోషలిస్టు పార్టీ నాయకుడు యస్. యం. జోషిని పోటీ పెట్టాలని సోషలిస్టుపార్టీ అనుకున్నట్లు మార్క్సిస్టుపార్టీ వారికి తెలిపినట్లు [illegible] తెలిపింది. అయితే జోషి పోటీచేయడానికి యిష్టపడలేదు. జనసంఘ్ యితర ప్రతిపక్ష పార్టీలు జోషిని బలపెట్టాలన్న సూచనకు సుముఖత ప్రదర్శించలేదు.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలో విభేదాలు

ముజఫర్ అహ్మద్, సి. హెచ్. కణరన్ మృతి కారణంగా కేంద్రకమిటీలో ఏర్పడ్డ ఖాళీలను భర్తీ చేయడానికి సంబంధించి తమ పార్టీ నాయకత్వంలో భేదాభిప్రాయాలున్నట్లు వచ్చిన వార్తలను సూర్జిత్ తిరస్కరించారు. ఈ సమస్యపై నాయకత్వంలో తీవ్రమైన భేదాభిప్రాయం ఉన్నందువల్ల ఆ ఖాళీలను భర్తీ చేయలేదని వార్తలు వచ్చాయి.

"ఇప్పుడేం తొందరలేదు. పార్టీ మహాసభలో భర్తీ చేస్తారు" అని ఆయనన్నారు. 1976 లో మార్క్సిస్టుపార్టీ మహాసభ జరుగుతుంది. విధాన నిర్ణయాధికారంగల కేంద్ర కమిటీలో ఖాళీలను పార్టీ మహాసభ వరకు భర్తీ చెయకపోవడం చాలా అసాధారణ చర్య.

వాల్డ్‌హీమ్‌తో మకారియోస్ చర్చలు

సైప్రస్ అధ్యక్షుడు [illegible] యీ రోజు [illegible] వాల్డ్‌హీమ్‌ను కలుసుకున్నారు.

బ్లాక్ మార్కెటీర్లకు జనసంఘ్ వత్తాసు

నల్గొండలో గూండాల దాడులు, దౌర్జన్యాలు

హైదరాబాద్, జూలై 18

వస్తువుల బ్లాక్‌మార్కెట్ చేసే వ్యాపారులకు భక్తాసుగా నిల్చి, యువకులపై దాడులు చేసి లూటీలు, హత్యల్లోలాంటకు జనసంఘ్ తలపడిన సంఘటన నేడిక్కడ తెలియ వచ్చింది.

నల్గొండ పట్టణంలో ఈ నెల 6న తేదీన కొంతమంది యువకులు తల్లెం ఈశ్వరయ్య కొట్టుకు వెళ్ళారు. అంతకు ముందే డీలర్ సరఫరా చేసిన వస్తువులను కంట్రోలు రేటుకే అమ్మాలని అడిగారు. అందుకు షావుకారు నిరాకరించాడు. 'మీరెవరు అన్నదానికి' అంటూ తిట్టి బెదిరించి వెళ్ళగొట్టాడు. తర్వాత ఆయన స్థానిక జనసంఘ్ నాయకుల దగ్గరకు వెళ్ళి ఫిర్యాదు చేసుకున్నాడు. సరుకులు కంట్రోలు రేటుకే అమ్మాలన్న ముస్లిం యువకుల ఇళ్ళపై 7న తేదీన దాదాపు 60 మంది గూండాలతో దాడిచేసి లూటీ చేశారు.

టేలర్ మహమూద్ మొయినుద్దీన్ ఇంటిలో జనసంఘ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. ఆడా, మగా తేడాలేకుండా ఇంట్లోవారిని విచక్షణారహితంగా కొట్టారు. తులం బంగారం, రూ. 400 నగదు ఎత్తుకుపోయారు.

మహమ్మద్ మహబూబ్‌ఖాన్‌ను కొట్టడానికి షావుకారు వెంటబడి తరిమారు. మహబూబ్ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని హుసేన్ ఖాన్ ఇంట్లో దాగున్నాడు. ఆ ఇంటిపై గూడా గూండాలు విరుచుకుపడ్డారు. పాశవికంగా కొట్టడంతో మహబూబ్‌ఖాన్ రక్తమడుగులో పడిపోయాడు. అతను చచ్చిపోయాడనుకుని అక్కడే వదిలివెళ్ళారు.

ఫారెస్ట్‌గార్డ్ కుమారుడు మహమ్మద్ అలీగర్ కూడా కంట్రోల్ ధరకు సరుకులు అమ్మాలని డిమాండ్ చేశాడన్న కక్షతో అతని ఇంటిపై కూడా దాడి చేశారు. నానాబూతులు తిడుతూ దారుణంగా కొట్టారు. జమీన్ అనే యువకుడి వాచీ లాక్కుపోయారు.

ఈ ఘటనలు చూసిన వ్యక్తి పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశాడు. పోలీసులు అన్ని అక్కడే ఉంచి అతనిపైనే కేసు పెట్టారు.

ఇన్ని ఘటనలు జరిగినాసరే అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు, పైగా వీటిని మతకొట్లాటలుగా చిత్రించారు.

చివరికి జనసంఘ్ దాడులకు గురైన నలుగురిని, నలుగురు జనసంఘ్ కార్యకర్తలను అరెస్టుచేసి మర్నాడు వదిలేశారు.

రామశర్మ డిమాండ్

ఈ సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి జనసంఘ్ గూండాలను అరెస్టు చేయాలని, ముస్లిం కుటుంబాలకు జరిగిన నష్టాన్ని దుండగులనుండి రాబట్టి యివ్వాలని కోరుతూ సభ్యులు శ్రీ రామశర్మ నేడిక్కడ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఈ ఘటనలను ఆధారం చేసుకొని పట్టణంలో మత కల్లోలాలు సృష్టించదలచినవారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆకాశవాణి - విశాఖపట్నం

ఒక టెక్నీషియన్ (జూనియర్) కావలెను

జీతం: రూ. 380-8-370-10-400. ఇ. బి. 10-480 మరియు మామూలు అలవెన్సులు పోస్టు షెడ్యూలు జాతి అభ్యర్థులకు రిజర్వు చేయబడినది.

అర్హతలు: మెట్రిక్యులేషన్ మెకానిక్ లేదా ఎలక్ట్రీషియన్‌గా గుర్తించబడిన ఇన్‌స్టిట్యూషన్ నుండి కాంపిటెన్సీ సర్టిఫికెట్ లేదా డిప్లొమా/ఎలక్ట్రికల్ వైరింగ్‌లో ప్రసిద్ధినొందిన వర్క్‌షాపులో కనీసం 2 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. వయస్సు: 28 సంవత్సరాలలోపు, షెడ్యూలు జాతి అభ్యర్థుల విషయంలో 5 సంవత్సరాలు సడలించబడును.

దరఖాస్తులు అటెస్టు చేయించిన కాపీలతో స్టేషన్ ఇంజనీర్, ఆల్ ఇండియా రేడియో, విశాఖపట్నం వారికి 19.8.74 నాటికి చేరునట్లు పంపాలి. ప్రభుత్వ సంస్థలు / యాజమాన్యం క్రింది సంస్థలలో పనిచేస్తున్న అభ్యర్థులు ప్రాపర్ చానల్ ద్వారా దరఖాస్తు చేయాలి. ఇంటర్వ్యూకు టి. ఎ./డి. ఎ. అనుమతించబడును.

davp 690 (97)/74

రామచంద్రపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1974-75 సంవత్సరమునకు రామచంద్రపురం మునిసిపాలిటీకి ప్రింటింగు, బైండింగు పని మరియు ట్యూబ్ వెల్స్ వేయుటకుగాను సీల్డు టెండర్లు మున్సిపల్ కమిషనరు వారిచే గాని వారి అనుమతి పొందినవారిచేగాని 7.8.1974 వ తేదీ సాయంత్రం 4.00 గంటలవరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు అప్పటికి హాజరులోనున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 1/- మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. [illegible] రూ. 50/- లు మరియు రూ. 100 లు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి రశీదుపొంది టెండరుతోపాటు జతపర్చవలెను. టెండరు రేట్లు అక్షరములలోకూడా వ్రాయవలెను. ప్రింటింగు, బైండింగు పని టెండరు షెడ్యూలులోని అన్ని షెడ్యూళ్ళలో గల అయిటములన్నిటికి రేటు వేయవలెను. అట్లు అన్ని అయిటములకు రేట్లు వేయనిచో సదరు టెండరు త్రోసిపుచ్చబడును.

(సం.) జి. వెంకటరావు,
కమిషనరు అండ్ స్పెషలాఫీసరు
రామచంద్రపురం, ది 9-7-74

అస్సాం వరదల్లో మృతుల సంఖ్య పెరుగుదల

గౌహతి, జూలై 18

అస్సాం వరదల్లో మృతుల సంఖ్య 20 కి పెరిగింది. ఇటీవల అస్సాంలో వరుసగా మూడుసార్లు వరదలు సంభవించాయి.

వరదల మూలంగా మొత్తం 60 వేల మంది నిరాశ్రయులయ్యారని అధికారులు తెలిపారు.



యస్. వి. రంగారావు మృతి

విజయవాడ జూలై 18

ప్రముఖ తెలుగు నటుడు శ్రీ యస్. వి. రంగారావు నేటి సాయంత్రం గం. 4.30 కు మద్రాసులో గుండెపోటుతో మరణించారు.

కారక్టర్ నటుడుగా ప్రఖ్యాతి మన్ననే పొందిన శ్రీ యస్వీ వయస్సు 57 సంవత్సరాలు. ఆయన మొదటి చిత్రం వరూధిని. పాతాళ భైరవి, బంగారుపాప, మాయాబజార్‌ల ద్వారా గొప్ప నటుడిగా పేరుపొందారు. నర్తనశాలలో కీచకుడిపాత్ర ధరించిన యస్వీ; జకార్తాలో జరిగిన ఆఫ్రో-ఆసియా చలనచిత్రోత్సవంలో ఉత్తమనటుడి అవార్డు పొందారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు రంగారావు మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ మరో గొప్ప నటుని కోల్పోయిందన్నారు.

శ్రీ భాట్టం సంతాపం

తెలుగు చలన చిత్రరంగం ఒక గొప్ప నటుణ్ణి కోల్పోయిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో రంగారావు మృతికి గాఢ సంతాపం తెలిపారు.

విద్యామంత్రి సంతాపం

హైదరాబాద్, జూలై 18

ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు నేటిరాత్రి యిక్కడ ఎస్. వి. రంగారావు మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

సినిమా రంగంలో ఆయన మృతివల్ల ఏర్పడిన వెలితి పూడ్చడం కష్టమన్నారు.

శ్రీ యం. జి. ఆర్.

అన్నా డి. యం. కె. నాయకుడు, ప్రముఖ తమిళ సినిమా నటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు మద్రాసులో రంగారావు మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

ముఖ్యమంత్రి సంతాపం

న్యూఢిల్లీ, జూలై 19

ప్రముఖ చలనచిత్ర నటులు శ్రీ యస్. వి. రంగారావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఫిలిం ప్రపంచంలో ఆయన లేని లోటు తీరదని శ్రీ వెంగళరావు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ, విద్యుత్ మంత్రి శ్రీ జి. రాజారామ్, రవాణా మంత్రి శ్రీ చొక్కారావులు కూడా శ్రీ రంగారావు మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించారు.

రంగారెడ్డి సంతాపం

శ్రీ యస్. వి. రంగారావు మృతిపట్ల రాష్ట్ర శాసనసభ స్పీకర్, రాష్ట్ర ఫిలిం అవార్డు కమిటీ అధ్యక్షులు అయిన శ్రీ పిడతల రంగారెడ్డి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

తెలుగు సినిమా ప్రపంచం ఒక క్యారెక్టర్ యాక్టర్‌ని కోల్పోయిందని శ్రీ రంగారెడ్డి సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ రంగారావు కుటుంబ సభ్యులకు టెలిగ్రాం ద్వారా ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వక్ఫ్ చట్టం సవరణ

అసెంబ్లీలో మంత్రి వివరణ

హైదరాబాదు, జూలై 19

వక్ఫ్ బోర్డుకు నిర్వాహకుడిని నియమించే అధికారాన్ని ప్రభుత్వానికిస్తూ వక్ఫ్ చట్టాన్ని సవరించేందుకు ప్రస్తుత శాసనసభ సమావేశం ముగిసే లోపుగా సవరణ బిల్లును ప్రవేశపెట్టటం జరుగుతుందని నేడు రాష్ట్ర శాసనసభలో సమాచారశాఖ మంత్రి శ్రీ [illegible] అన్సారి చెప్పారు.

[illegible] రజబ్ అలీల సూచనకు సమాధానమిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

1973 సెప్టెంబరులో ఈ బోర్డు పదవీకాలం ముగిసిందని, అప్పుడు రాష్ట్రపతి పాలన విధించబడినందున, ఈ విషయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా ప్రాతినిధ్య ప్రభుత్వానికి అప్పటి ప్రభుత్వం వదిలి వేసిందని ఆయన చెప్పారు.

బోర్డును పునర్వ్యవస్థీకరించడానికి బదులు నిర్వాహకుడిని నియమించాలని వక్ఫ్ కమిటీ ఏకగ్రీవంగా అభిప్రాయపడిందని, ఇందుకు చట్టనిబంధనలు అనుమతించవని ఆయన చెప్పారు.

వక్ఫ్ సంస్థల ఆస్తులను [illegible] ఆక్రమించుకున్నారని శ్రీ [illegible], [illegible] పిల్లారెడ్డి, [illegible] ఈ బోర్డును [illegible] కాంగ్రెస్ [illegible] వారు [illegible]

బ్యాంకింగ్ విధానాలకు వ్యతిరేకంగా చర్యలు

ప్రభాత్‌కర్ వెల్లడి

బొంబాయి, జూలై 18

బ్యాంకింగ్ పరిశ్రమకు సంబంధించి కేంద్రం అవలంబిస్తున్న లోపభూయిష్టమైన విధానాలకు వ్యతిరేకంగా తాము కొన్ని చర్యలు చేపట్టడానికి నిర్ణయించామని అఖిలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రభాత్‌కర్ నేడిక్కడ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

అసోసియేషన్ కార్యవర్గం పై మేరకు నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

బడా వ్యాపారులే యిప్పటికీ బ్యాంకుల నుంచి దండిగా పరపతి సౌకర్యాలు పొందుతున్నారని, దొంగ డబ్బు పాత్ర గురించి ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారని అయితే దొంగ డబ్బును తెల్ల డబ్బుగా (వైట్ మనీ) మారుస్తున్న సంస్థ బాంకులన్నీ మరొకటి కాదని ఆయన విమర్శించారు.

శ్రీ ఫెర్నాండెజ్ చే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్

న్యూఢిల్లీ, జూలై 18

సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ సుప్రీంకోర్టులో నేడొక రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

తనను 60 రోజుల రాష్ట్రం నుండి బహిష్కరించిన బీహారు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వును భారత రక్షణ నిబంధనలలోని కొన్ని చట్టబద్ధమైన న్యాయాల చెల్లుబడిని సవాల్ చేస్తూ ఆయన రిట్ దాఖలు చేశారు.

భారత రక్షణ నిబంధనలలోని 11 వ నిబంధన క్రింద శ్రీ జార్జి ఫెర్నాండెజ్ పై జూన్ 12 న ఉత్తర్వు విడుదల చేయబడింది.

సిండికేట్ ఎం. ఎల్. ఏ. లకు రాజీనామాకు ఆదేశం

పాట్నా, జూలై 18

బీహారులోని మొత్తం 22 మంది సిండికేట్ శాసనసభ్యులు ఈ నెల 25 లోగా రాజీనామా చేయాలని ఆదేశించారు.

కలకత్తా మహాసభలో పై మేరకు నిర్ణయం తీసుకున్నారు. [illegible] రాజీనామా చేయనివారిని పార్టీ నుంచి బహిష్కరించడం జరుగుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సికిందర్ భక్త్ పత్రికలవారితో అన్నారు.

వైద్య సంస్థలకు ప్రభుత్వ ఆదేశం

హైదరాబాద్, జూలై 19

హిందుస్థాన్ యాంటిబయాటిక్స్, ప్రభుత్వ రంగంలోని ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్‌ల నుండి మాత్రమే అవసరమైన మందులను పొందవలసిందిగా రాష్ట్రంలోని అన్ని వైద్య సంస్థలను ప్రభుత్వం ఆదేశాలు యిచ్చిందని నేడు శాసనసభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు తెలియజేశారు.

శ్రీ మండపాటి నాగిరెడ్డి (కమ్యూ) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలలో అవసరమైన మందులు లేకపోతే ప్రైవేట్ వ్యాపారులనుండి కొనుగోలు చేయవచ్చునని చెప్పారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరేట్ ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కవుతున్నదని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు.

త్వరలో సాల్యూట్-3 యాత్రికుల తిరుగు ప్రయాణం

మాస్కో, జూలై 18

సాల్యూట్-3 యాత్రికులు రోదసిలో తమ పరిశోధనా కార్యక్రమాలు పూర్తి చేసుకుని భూమికి తిరిగి రావడానికి సంసిద్ధమవుతున్నారని టాస్ తెలిపింది.

కమాండర్ [illegible] [illegible] ఆరోగ్యంతో [illegible] ప్రయాణానికి సంసిద్ధత [illegible]

మంగళగిరి గ్రామ మున్సిఫ్ హత్య

మంగళగిరి, జూలై 18

గత రాత్రి మంగళగిరి [illegible] శ్రీ [illegible] ఆయన వయస్సు 45 సంవత్సరాలు [illegible]

శవ పరీక్షకు 30 [illegible] తరలించారు. [illegible]

[illegible] ఈ హత్యకు [illegible]

(స. మ.)

అసెంబ్లీ నుంచి ప్రతిపక్షాల వాకౌట్

కౌలుదారీచట్టం సవరణబిల్లుపై వివరణ ఇవ్వనందుకు నిరసన

హైదరాబాదు, జూలై 18

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ సవరణబిల్లు (1970) కు నిరసనగా కమ్యూనిస్టు, మార్క్సిస్టు సభ్యులు, శ్రీ సి. వి. కె. రావు నేడు శాసనసభనుంచి వాకౌట్ చేశారు.

నేడు ప్రవేశపెట్టిన యీ బిల్లుపై తమ సందేహాలకు వివరణ యివ్వనందుకు వారు నిరసించారు.

అంతకుముందు శ్రీ వంకా సత్యనారాయణ మాట్లాడుతూ బినామీ లావాదేవీలు యీ సవరణవల్ల చట్టబద్ధం చేయబడుతాయి. ఇది ప్రతిపక్షం చేస్తున్న విమర్శ, దీనికి సమాధానం చెప్పండి అని మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావును ప్రశ్నించారు.

శ్రీ నాగిరెడ్డి కల్పించుకొని, యిందులో ప్రధానంగా కొట్టవచ్చేటు కనపడేది 15 సెక్షన్ మొదటి క్లాజు. యీ క్లాజులో భూపరిమితి చట్టానికి లోబడి వర్తిస్తుందనే విషయం ఎక్కడాలేదు. అందువల్ల భూపరిమితి చట్టాన్నికూడా యీ సవరణ చట్టం అధిగమించే ప్రమాదం వుంది. దీనివల్ల భూస్వాములు ఏ కోర్టుకైనా యీడ్చినా వారికి ఉపయోగపడే విధంగానే వుంది. అందువల్ల యీ క్లాజును తొలగించనైనా తొలగించాలి. లేదా యీ క్లాజు భూపరిమితి చట్టానికి లోబడి వుంటుందని సవరణలో చేర్చనైనా చేర్చాలి అని కోరారు.

శ్రీ ఓంకార్ (మార్క్సిస్టు) మాట్లాడుతూ బాజాగా యీచట్టాన్ని చేయడంవల్ల కోర్టుకు వెళ్తే [illegible] యీ చట్టమే చెల్లే అవకాశం వుంది. అందువల్ల యీ అవకాశం లేకుండా ఒక 'సబ్‌క్లాజు' నైనా చేర్చండి. లేదా భూపరిమితిచట్టం రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం పూర్తి అయ్యేవరకు వాయిదా అయినా వేయండి. ఈ బాధ్యత సి. వి. కె. రావు అభిప్రాయపడ్డారు.

ఇది మండలి వెంకటకృష్ణారావుగారి పోర్టుఫోలియో కాదు. ముఖ్యమంత్రిగారిది. ఆయన అధ్యయనం చేయలేకనే యీయనకు అప్పచెప్పితే, యీయన కూడా అధ్యయనం చేయవలసి వస్తుంది. అందువల్ల దీనిని వాయిదా వేయాలి అని శ్రీ సి. వి. కె. రావు కోరారు.

మంత్రికి కొంత వ్యవధి యిచ్చేందుకు గాను సభాధ్యక్షులు శ్రీ రంగారెడ్డి సభను [illegible]

ఆయనవచ్చేటప్పటికి మంత్రి సంతృప్తికరమైన జవాబు యివ్వలేకపోయారు. మంత్రి వివరణ [illegible] సవరణ చట్టంలో [illegible] నిబంధనలకు నిరసనగా కమ్యూనిస్టు సభ్యులు, మార్క్సిస్టు సభ్యులు, ఒక ఇండిపెండెంట్ సి. వి. కె. రావు వాకౌట్ చేశారు.

తర్వాత బిల్లును సభ ఆమోదించింది.

శ్రీ నాగిరెడ్డి విమర్శ

రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాలకు సంబంధించి మౌలిక మార్పులతో కూడిన సమగ్ర కౌలుదారీ చట్టాన్ని తీసుకురావలసిన ఆవశ్యకతను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మండపాటి నాగిరెడ్డి నేడు శాసనసభలో ఆంధ్రప్రాంత కౌలుదారీ సవరణ చట్టంపై చర్చను ప్రారంభిస్తూ నొక్కిచెప్పారు.

రాష్ట్రంలో మూడింటిరెండు వంతుల కౌలు [illegible] వున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్నవిధానాలు [illegible] చేయలేదని, [illegible] ప్రాంతాలకు ఒకే సమగ్ర చట్టాన్ని 18 సంవత్సరాల నుండి తీసుకురాలేక పోవడం కోపనీయమని విమర్శించారు.

రెండు ప్రాంతాలకు రెండు రకాల చట్టాలవల్ల ప్రాంతీయ తత్వాన్ని ప్రభుత్వమే ప్రోత్సాహం చేస్తున్నదన్నారు.

కౌలు నిర్ణయం, కౌలుదారు రక్షణ [illegible] కౌలు కాలపరిమితి నిర్ణయం తదితర అంశాలలో తెలంగాణా ఎన్నోరెట్లు ముందుగా వుందన్నారు.

పేద్ద లక్షల ఎకరాలు దేవాలయ భూములు కౌలుదార్లకు యిచ్చేందుకు చట్టం తీసుకొస్తామని అడిగితే శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు. కాని శ్రీ వెంగళరావుగారు ఏమి చెప్పటం లేదు. ఆ భూములు యిప్పటిలాగే భూస్వాములే అనుభవిస్తున్నారని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు.

పండ్ల తోటలు, పశువుల మేత భూమి పేరుతో మినహాయింపు యిస్తున్నారు. ఇక కౌలుదారు మిగిలేదెవరున్నారని ప్రశ్నించారు. కౌలుదారుకు నిజంగా రక్షణ కల్పించాలంటే మౌలికమైన సమగ్ర శాసనాన్ని తీసుకురావాలని వాదించారు.

శ్రీ ఓంకార్: భూమిపై కౌలుదారుకు హక్కు కల్పించాలి. [illegible] భూస్వామ్య వ్యవస్థ [illegible]

శ్రీ ఎస్. వెంకటరత్నం: ఈసవరణ వల్ల [illegible] ప్రమాదం వుంది. దాన్ని [illegible] చర్యలు తీసుకోవాలి.

శ్రీ సి. వి. కె. రావు: కౌలుదార్లకు రక్షణ కల్పించడం [illegible] వ్యవసాయ [illegible] భూమిపై హక్కు [illegible]

శ్రీ [illegible] (కాం): [illegible]

శ్రీ కె. రంగదాసు (పి. డి. ఎఫ్.): ఈ సవరణ చట్టం కేవలం ఆంధ్ర ప్రాంతంలో కొంతమంది పెద్దలకు [illegible] ఈ చట్టం [illegible] తెలంగాణా కౌలుదార్ల [illegible] సమగ్రంగా [illegible]

శ్రీ వంకా ప్రసంగం

శ్రీ వంకా సత్యనారాయణ (సి. పి. ఐ.), ఈ బిల్లును కొంపముంచివేసే విధంగా: మొదట కౌలుదార్లను రక్షిస్తామని చెప్పినవే విధంగా తీసుకువస్తున్నారు.

నూతనం తీసుకు వచ్చిన భూగరిష్ట పరిమితి చట్టాన్ని 9 వ షెడ్యూల్లో చర్చించడంలో ఆలస్యం చేస్తున్నారు. ఈ బిల్లువల్ల యేమైనా భూమి మిగులుతుందని ఆశించాం. కానీ అదంతా దాదాపు 80 శాతం అమ్ముకుంటూనే వున్నారు.

బిల్లు 9 వ షెడ్యూలు చేరే నాటికి యీ సవరణ చట్టాన్ని ఆధారంగా తీసుకొని కౌలుదార్లను పెడితే కోర్టులకు వెళ్ళే అవకాశం వుంది. ప్రభుత్వం భూస్వాములకు వారికి [illegible] సహాయం చేస్తున్నదని అనిపిస్తుంది.

వాస్తవంగా భూమంతా భూస్వాములే దున్నుతున్నారా అంటె కాదు. కౌలుదారు యెక్కువభాగం దున్నుతున్నారు. వారికి రక్షణ యిచ్చే మార్గమేమైనా వుంటె సంపూర్ణమైన సవరణ చట్టాన్ని తీసుకవచ్చి కౌలుదార్లకు రక్షణయిస్తే బాగుండేది. కాని ప్రభుత్వం వారి ఉద్దేశ్యంతో భూస్వాములు భూగరిష్ట పరిమితి తప్పించుకొనేందుకే యీ బిల్లును ప్రవేశపెడుతున్నది.

నిజంగా మీకు భూగరిష్ట పరిమితి చట్టాన్ని అమలుపరచాలని వుంటే యీ సవరణ బిల్లును వాయిదా వేయండి. ఇందిరమ్మను అందుకు ప్రతిపాదించి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో భూగరిష్ట పరిమితి చట్టాన్ని చేర్పించిన తరువాత యీ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టండి.

మంత్రి జవాబు

కౌలుదారులకు ఎక్కువ రక్షణ కల్పించడానికే ఈ ఉద్దేశ్యంతో యీ సవరణ చట్టం తీసుకు రావడం జరుగుతున్నది. దీన్ని హడావుడిగా మాత్రం తీసుకురావడంలేదని మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు తెలియజేశారు.

శ్రీకృష్ణ డిమాండ్

(1 వ పేజీ తరువాయి)

పెరిగిపోతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది. అందువల్ల యీవిషయంలో మందిచారిని వినియోగించాలని కోరారు.

పరిశ్రమల స్థాపనకు కొత్తలైసెన్సులు మంజూరు చేసే విషయంలో రాష్ట్ర శక్తి యుక్తులను పెంచాలని, ఖాదీబోర్డు విషయంలో విచారణ జరపాలని, అదిగాక లెవీ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని శ్రీకృష్ణ కోరారు.

పన్నుల ఎగవేతకు అవకాశం కల్పించకుండా [illegible] చర్యలు తీసుకోవాలని, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని శ్రీకృష్ణ డిమాండ్ చేశారు.

శ్రీ సత్యనారాయణరాజు (కాం): ఖాదీ బోర్డులో ఖాళీ లేదు. విశాఖ జిల్లాలోని ఖాదీ [illegible] దాదాపు రూ. 4 లక్షల [illegible] ఖాదీబోర్డును [illegible] అధికారాన్ని పారిశ్రామిక సంస్థకు అప్పగించాలి.

అంతకుముందు మహబూబ్ అలీఖాన్ [illegible] ప్రసంగించిన తర్వాత యీరోజు చర్చ ముగిసింది.

వాషింగ్టన్, జూలై 18

రాజస్థాన్ కెనాల్ సేద్యపు నీటి సదుపాయ ప్రాజెక్టును విస్తృత పరచేందుకు ప్రపంచ బ్యాంక్ భారతదేశానికి 830 లక్షల డాలర్లను రుణంగా ప్రకటించింది.

గణపవరం గ్రామపంచాయితీ,
తాడేపల్లిగూడెం తాలూకా - పశ్చిమగోదావరి జిల్లా

టెండరు నోటీసు

Roc. No. 211/74   Date 16-7-1974

ది. 26-7-1974 వ తేదీ సాయంత్రం గం|| 3-30 ల వరకు గణపవరం గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతిపొందినవారిచే గాని ఈ దిగువ కనబరచిన సామగ్రిని సప్లై చేయుటకు సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రం గం|| 4-00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును.

1. 40 W ట్యూబులైట్లు 250 V. 500 ఏ కంపెనీవి సరఫరా చేయునది తెలుపవలెను.
   40 W ట్యూబులు 4'-0 50
2. ఇనుప బీరువా సైజు 1.83×0.90×0.48 (మి. మీ.) గేజి, కంపెనీ, రేటు, వివరములు అరలు వరుసగా తెలియపర్చవలెను.
   క్యాష్ బాక్సు సైజు 29×[illegible]×47 (మి. మీ.)

గమనిక: అయిటం 1 కి ధరావత్తు రూ. 25/- లు అయిటం 2 కు ధరావత్తు రూ. 25/- లు. ధరావత్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. సరుకు ఆఫీసుకు చేరిన పిమ్మట పేమెంటు చేయబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయువేళలో తెలుసుకొనవచ్చును.

(సం.) ఆర్. వి. యస్. ఆర్. కృష్ణంరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
గ్రామ పంచాయితీ - గణపవరం,
పశ్చిమగోదావరిజిల్లా.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 29

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1974 must be within the prescribed age limits but is relaxable for government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms., indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963, and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 19th August, 1974 (2nd September, 1974 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands and Lakshadweep). Treasury receipts not acceptable.

One post at S. No. 4 permanent. Post at S. No. 17 permanent but appointment on temporary basis. One post at S. No. 4 and posts at S. Nos. 8, 9, 10, 11 temporary but likely to be made permanent. Posts at S. Nos. 1, 2, 3, 6, 7, 12, 13, 16 and 18 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 5, 14 and 15 temporary.

One post at S. No. 14 reserved for Scheduled Castes candidates and one for Scheduled Tribes candidates, if available, otherwise to be treated as unreserved. Post at S. No. 8 reserved for Scheduled Castes candidates who alone need apply. Post at S. No. 11 reserved for Scheduled Tribes candidates who alone need apply. Post at S. No. 15 reserved for Scheduled Tribes candidates failing which reserved for Scheduled Castes candidates.

1. **One Director, Grade I, Defence Research Laboratory (Materials), Kanpur, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs. 2000—100—2500. Age preferably below 55 years. Qualifications essential (i) High academic qualification in the field of Chemistry/Applied Chemistry/Chemical Technology preferably Ph.D. or D.Sc. of a recognised university. (ii) Outstanding contribution in research and development work in the concerned branch of Science and Technology as evidenced by actual designs, project reports or completed hardware and/or published papers and patents. (iii) Experience of having and guiding research and development work in one or more of the following areas: (a) Degradation of materials due to chemical and biological action. (b) Liquid fuels, oils and lubricants. (c) Monomers and polymers, reinforced plastics and composite materials, carbon fibres, rubbers, elastomers etc. (iv) Experience of leading and management of large projects in any of the above fields. (v) Requisite administrative and man management experience in a responsible capacity connected with scientific and technical institutions and research and development establishment and capacity to run a large research and development establishment.

2. **One Selection Grade Professor in Mechanical Engineering, College of Military Engineering, Pune, Ministry of Defence.** Pay Rs. 1600—100—1800. Age preferably below 50 years. Qualifications essential (i) First class degree in Mechanical Engineering of a recognised university or equivalent or post-graduate degree in Mechanical Engineering or equivalent. (ii) Fifteen years' practical experience in Mechanical Engineering including at least two years' teaching experience.

3. **One Selection Grade Professor in Electrical Engineering, College of Military Engineering, Pune, Ministry of Defence.** Pay Rs. 1600—100—1800. Age preferably below 50 years. Qualifications essential (i) First class degree in Electrical Engineering of a recognised university or equivalent or Post-graduate degree in Electrical Engineering or equivalent. (ii) Fifteen years' practical experience in Electrical Engineering including at least two years' teaching experience.

4. **Two Works Managers, India Government Mints, Bombay and Hyderabad, Department of Economic Affairs, Ministry of Finance.** Pay Rs. 1100—50—1600. Age limit 45 years. Qualifications essential (i) Degree in Mechanical Engineering and/or Electrical Engineering of a recognised university or equivalent. (ii) Five years' experience in Electrical or Mechanical Engineering in a responsible capacity in a Government department or commercial organisation of repute.

5. **One Senior Scientific Officer, Grade I, Air Headquarters, Ministry of Defence.** Pay Rs. 700—50—1250. Age limit 40 years. Qualifications essential (i) At least second class degree in Electronics of a recognised university or equivalent. Or At least second class M.Sc. degree in Physics with Electronics as an elective subject of a recognised university or equivalent. (ii) Four years' experience in the field of avionics and aircraft systems design.

6. **Six Senior Scientific Officers, Grade I, Gas Turbine Research Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential: *For Categories I & II (two posts)*: (i) At least second class degree in Mechanical/Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) Four years' experience in research/design/development in the area of gas turbine technology. *For Category III (one post)*: (i) At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) Four years' experience in research/design/development in the gas turbine industry. *For Category IV (two posts)*: (i) At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) Four years' experience with the gas turbine industry in the design/development of gas turbine components.

7. **One Junior Scientific Officer, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs. 650—30—740—35—810—EB—35—880—40—1000—EB—40—1200. Age preferably below 30 years. Qualifications essential: At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent.

8. **One Lecturer in Electronics, Military College of Electronics & Mechanical Engineering, Secunderabad, Ministry of Defence.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential: At least second class degree in Electronics Engineering of a recognised university or equivalent with three years' teaching/research/professional experience. Or At least second class Master's degree in Electronics Engineering of a recognised university or equivalent.

9. **One Lecturer in Production Engineering, Corps of Electrical & Mechanical Engineers, Ministry of Defence.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 35 years. Qualifications essential: At least second class degree in Production Engineering of a recognised university or equivalent with three years' teaching/research/professional experience. Or At least second class Master's degree in Production Engineering of a recognised university or equivalent.

10. **One Lecturer in Metallurgy, Corps of Electrical & Mechanical Engineering, Ministry of Defence.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 35 years. Qualifications essential: At least second class degree in Metallurgy of a recognised university or equivalent with three years' teaching/research/professional experience. Or At least second class Master's degree in Metallurgy of a recognised university or equivalent.

11. **One Lecturer in Machine Design, Military College of Electronics & Mechanical Engineering, Secunderabad, Ministry of Defence.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential: At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent with Machine Design as a subject and with three years' teaching/research/professional experience. Or At least second class Master's degree in Machine Design Engineering of a recognised university or equivalent.

12. **One Industrial Training Liaison Officer-cum-Training Officer, Delhi Administration, Delhi.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential (i) Degree in Automobile/Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About three years' professional experience in automobile/allied industries.

13. **Four Senior Scientific Officers, Grade II, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) *For all Categories (I, II & III)*: At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) *For Category I (two posts)*: Two years' experience in design and development of press tools, dies for injection moulding, compression moulding, and pressure die casting and jigs and fixtures for precision assembly work and/or training in tool and die design in a reputed training institute. *For Category II (one post)*: Two years' experience in the investigation of ignition characteristics of fuels. *For Category III (one post)*: Two years' experience in internal ballistics of solid and hybrid rocket engines.

14. **Seven Assistant Geophysicists (Instrumentation), Geological Survey of India, Calcutta, Ministry of Steel & Mines, Department of Mines.** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age limit 30 years. Qualifications essential: Master's degree in Physics or Radio-Physics & Electronics or Geophysics of a recognised university or institute. Or Degree in Instrument Technology or Electrical or Telecommunication of a recognised university or institute.

15. **One Lecturer in Geography, National Defence Academy, Kharakvasla, Ministry of Defence.** Pay Rs. 400—40—800—50—950 plus Rs. 150 Special Allowance. Age limit 40 years. Qualifications essential (i) Good academic record with at least second class Master's degree in Geography of a recognised university/institution or equivalent qualifications. (ii) About two years' teaching/research experience.

16. **One Public Health Dentist, Directorate of Health Services, Public Health Department, Government of Goa, Daman & Diu.** Pay Rs. 325—25—500—30—590—EB—30—800. Age limit 40 years. Qualifications essential: A degree qualification included in Part I or Part II of the Schedule to the Dentists Act, 1948 (Act XVI of 1948).

17. **One Guide Lecturer, National Gallery of Modern Art, New Delhi, Department of Culture.** Pay Rs. 325—15—475—EB—20—575 (under revision). Age limit 35 years. Qualifications essential (i) Degree of a recognised university with Indian History or Indian Culture as a subject. (ii) About two years' experience as a Lecturer in Art in recognised institute or about two years' experience as writer on art or as an art critic or as a guide in art gallery of standing.

18. **One Senior Technical Assistant, Office of the Serologist & Chemical Examiner to the Government of India, Calcutta, Directorate General of Health Services, Ministry of Health & Family Planning (Department of Health).** Pay Rs. 325—15—475—EB—20—575 (Likely to be revised on the recommendations of the Third Pay Commission). Age limit 30 years. Qualifications essential (i) Master's degree in Microbiology / Biochemistry / Organic Chemistry of a recognised university or equivalent. (ii) Two years' experience in a Microbiology, Serology, Biochemical or Chemical Laboratory. OR (i) Bachelor's degree in Science with Microbiology or Chemistry as a subject of a recognised university or equivalent. (ii) Five years' experience in Microbiology, Serology, Biochemical or Chemical Laboratory.

One Physician-cum-Superintendent, Dandakaranya Project, Ministry of Supply and Rehabilitation (Department of Rehabilitation). Reference item 7 of Commission's Advertisement No. 23 published on 8-6-1974. It is notified for general information that the recruitment to the post has since been cancelled. The fee paid by the candidates who have applied in response to Commission's above advertisement will be refunded in due course.

davp 560(17)/74

Books From USSR

JUST UNPACKED

No.	Title	Author	Pages	Price
1.	Fundamentals of Political Knowledge		159	0-80
2.	On the "Rich and Poor" Nations Theory	K. Ivanov	87	0-40
3.	The Economic Mechanism Of Socialism	Leonid Abalkin	120	0-50
4.	Specific Features of Contemporary State-Monopoly Capitalism	A. G. Mileikovsky	79	0-45
5.	International Relations In the Era of the Scientific and Technological Revolution	D. Yermolenko	158	0-80
6.	Radio Stations of the Cold War		55	0-30
7.	On the Peaceful Co-Existence of States	Dmitri Tomashevsky	79	0-40
8.	Soviet-American Relations —Yesterday and Today		102	0-60
9.	Mangolia's Road to Socialism	E. Bavrin	86	0-40
10.	USSR DRV: Friends and Brothers		54	0-40
11.	Leninism and Modern China's Problems		252	2-00
13.	The joy of work	Victor Yermilov	73	0-40
14.	USSR Science		110	1-00
15.	Glimpses of Siberia		263	4-50
	LITERATURE			
1.	The Blind Musician	V. Korolenko	226	0-90
2.	Selected Stories	Arkady Gaidar	307	4-50
3.	We of the Mountains		245	3-40
4.	Lenin	Vladimir Ilyich	208	2-30
5.	V. I. Lenin the Story of his Life	Maria Prilezhayeva	175	1-49
6.	V. I. Lenin	Maxim Gorky	62	0-45
7.	My Brother Yuri	Valentin Gagarin	220	3-50
	A R T			
1.	North Russian Architecture		322	13-40
2.	Leningrad (Albums)		45	2-50
3.	Bukhara (Album)			2-50
4.	Architectural Monuments of Khiva (12 Picture Post Cards set)			1-35

Available with all Leading Booksellers for
Further Particulars Please Contact:
VisalaandhraPublishingHouse, Vijayawada
VisalaandhraBookHouse, Hyderabad.

పు స్త క ము లు
శ్రీ రాఘవేంద్ర నూతన మూల్యాంకన పద్ధతి
సిలబస్ వారీగా
(Year Plan & Monthwar Plan)
1, 2, 3, 4 వ త॥ 1కి రు. 2 00.
5, 6, 7 వ త॥ 1కి రు 3.00
3, 4, 5, 6, 7 తరగతుల గైడ్స్
1 వ త. శ్రీ రాఘవేంద్ర వాచకము 0 85
2 వ త. శ్రీ రాఘవేంద్ర వాచకము 1 00
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్,
విజయవాడ-1.

లిబియాలో భారత్ చే రైల్వే ప్రాజెక్టులు

న్యూఢిల్లీ, జులై 18

సమీప భవిష్యత్తులో లిబియన్ అరబ్ రిపబ్లిక్‌లో రైల్వే ప్రాజెక్టులు నిర్మించాలని భారత్ భావిస్తున్నట్లు రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషీ తెలియజేశారు.

ఆ దేశానికి వెళ్ళిన రైల్వే బృందానికి నాయకత్వం వహించిన శ్రీ ఖురేషి తన తిరుగు ప్రయాణంలో యిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ తమ దేశంలో భారత్ రైల్వే ప్రాజెక్టులు నిర్మించే విషయమై లిబియా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదన్నారు.



గుర్తుంచుకోండి. మంచి వస్తువులు [illegible].
Edison
ఎలక్ట్రికల్ అప్లయన్సెస్
జీవితకాలం నమ్మకంగా
పని చేయునవి.
SOLAR ELECTRIC TRADING CO.
11, KHORSHED BUILDING, SIR P. M. ROAD, BOMBAY-1.
ప్రతినిధులు: ఆనంద్ ఏజెన్సీస్,
9-1/23 పట్టాభిపురం, గుంటూరు-6.

రు. 10,000/-ల బహుమతులు గెలవండి

ఉచిత పోటీద్వారా రు. 10,000/-ల నగదు బహుమతులు, టెలివిజన్, స్కూటర్, 4 బాండ్స్ హి-ఫి-ఆల్‌వేవ్ ట్రాన్సిస్టర్, 8 బాండ్స్ ఆల్‌వేవర్ ట్రాన్సిస్టర్, వాచి, కెమెరా మొదలగునవి గెలవండి.

ప్రశ్న: 10 (పది) నుండి 18 (పదునెనిమిది) వరకు గల అంకెలను ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి ఖాళీలను నిలువుగా, అడ్డంగా, మూలగా ఎటు కూడినా మొత్తం 42 (నలభై రెండు) వచ్చునట్లు పూరించాలి.

ముగింపు తేది: 9.8.74 తెరచు తేది: 10.8.1974

మీ సమాధానం సాదా కాగితంమీద పూర్తి చిరునామాతో ఇంగ్లీషు లేక హిందీలో వ్రాసిపంపాలి. కరపత్రపు నియమ నిబంధనల ప్రకారం ప్రతిపోటీదారు బహుమతి పొందవచ్చును. మా నిర్ణయమే చివరిది. కట్టుబడినది. ఫలితాలకు 50 పైసల స్టాంపులు పంపండి.

Advertisement Manager
National Agency
Post Box No: 1355 Delhi-6.

జాతీయ బ్యాంకుల మందకొడి పురోగతి

న్యూఢిల్లీ, జులై 18

1969 బ్యాంకుల జాతీయకరణ తర్వాత అనేక "ఆశాభంగాలు", మందకొడి పురోగతి జరిగాయని, ముఖ్యంగా మధ్యతరగతి వారికి రుణాలివ్వడంలో యిది ప్రస్ఫుటమయిందని ఆర్థికమంత్రి శ్రీ చావన్ నేడిక్కడ అన్నారు.

అయితే బ్రాంచీల విస్తరణ డిపాజిట్ల సమీకరణలో మంచి విజయాలు సాధించామని చెప్పారు. విదేశీ బ్యాంకులను జాతీయం చేయవలసిన బ్యాంకులపై అయినా ఒక అంచనా రూపొందించాము. బ్యాంకు విస్తరణ విధానం బ్యాంకులు తప్పనిసరిగా అనుసరించాల్సిందని ప్రస్తుత అధిక ధరల పరిస్థితిలో ద్రవ్యగతి నిరోధకంగా బ్యాంకు కార్యకలాపాలు ప్రయోజనాన్నికి అభ్యసిస్తున్నాయన్నారు. 1975 వరకూ 2 లక్షల 30 వేల మందికి రు 10 కోట్ల రుణం (4 శాతం వడ్డీ) యివ్వబడిందన్నారు.

త్వరలో జాతీయ వేతన విధానం

రాష్ట్రపతి శ్రీ గిరి సూచన

న్యూఢిల్లీ, జులై 18

జాతీయ వేతన విధానాన్ని త్వరలో రూపొందించాలని రాష్ట్రపతి శ్రీ గిరి సూచించారు.

నైపుణ్యం, ఉత్పాదకతలో వివిధరకాల అవరోధాలు తొలగించేందుకు యిది అవసరమని ఆయన ఈ నెల 24 న యిక్కడ జరుగనున్న కేంద్ర ప్రభుత్వ ఆఫీసర్ల అసోసియేషన్ 4 వ వార్షిక సభకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

పరిపాలనా నిర్వహణ వ్యవస్థలో మార్పు రావాలని ఆయన అన్నారు.

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తన సందేశంలో దేశం ప్రగతి మార్గంలో పయనిస్తున్న యీ సమయంలో తమ ప్రధాన పాత్రను గుర్తించాలని మహాసభను కోరారు.

గృహనిర్బంధంనుండి యాహ్యాఖాన్ విడుదల

కరాచి, జులై 18

పాక్ మాజీ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌ను గృహ నిర్బంధంనుండి విడుదల చేసినట్లు గతరాత్రి జాతీయ అసెంబ్లీలో ప్రకటించారు.

అయితే, రావల్పిండికి ఉత్తరానదాదాపు 145 కి.మీ. దూరంలోని అబ్బోట్టాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోనే మాత్రమే ఆయన వుండాలని ఆంక్ష విధించినట్లు హోంమంత్రి అబ్దుల్ ఖయ్యూంఖాన్ చెప్పారు.

ప్రధాని సమావేశం బహిష్కరణకు గోరే, లిమాయే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 18

సోమవారం ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశం సందర్భంగా ప్రధాని ఏర్పాటు చేసిన సమావేశాన్ని ప్రతిపక్షాలు బహిష్కరించాలని సోషలిస్టు ఎం. పి. లు శ్రీ గోరే, శ్రీ మధులిమాయేలు అభిప్రాయపడుతున్నారు.

పార్లమెంటు సమావేశానికిముందే ప్రభుత్వం అనేక ఆర్డినెన్సులు చేయడం పార్లమెంటు అధికారాలకే భంగకరమని వారన్నారు. అందువల్ల ప్రతిపక్షాలన్నీ తప్పక ప్రధాని సమావేశం బహిష్కారానికి సిద్ధముండాలన్నారు.

రేడియో

ఆదివారం జులై 21
శక 1896 *** ఆషాఢ 30

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (7140 కిలో సై.)

6.10 భక్తిరంజని: ముకుందమాల, కొండదాసు కృతులు, తరంగం: 7.15 అమరవాణి సంస్కృత కార్యక్రమం, కాళీదాసోపర్థిత విభూషిణి ప్రసంగం కె. రామకృష్ణ శర్మ: ?.20 లలిత సంగీతం: ఘంటసాల, పీబి - అనసూయ రమణమూర్తి 9-30 మీరు కోరిన పాటలు: 1.10 చిత్రసీమ: బంగారు కలలు, పుణ్యవతి, అమ్మమాట, చదువుకున్న అమ్మాయిలు: 3.00 నాటిక: 5.30 సి హెచ్. భీమశంకరరావు: 7.45 ఈ మాసపు పాట: పి. వసంత: 7.50 చిత్రసీమ: పూజాఫలం, ఏకవీర, నీతి - నిజాయితీ: 8.15 వికాస తరంగిణి: 8.30 జానపద గేయాలు: 8.45 లలిత సంగీతము: ఎమ్. ఎస్. రామారావు, రాజేశ్వరరావు బి. వసంత, రత్నం: 9.15 లలిత సంగీతం: 9.30 సంక్షిప్త శబ్ద చిత్రం: 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై.)

6.05 భక్తిరంజని దేశభక్తి గేయం, సూర్యస్తుతి, సమ్మతి గీతాలు: 7.30 'వెనకాల' రేడియో కార్టూన్: 11.45 కల్యాణి: 1.20 చిత్ర తరంగిణి: బంగారు కలలు, పండంటి సంసారం, గౌరి: 2.10 పి. సూర్యారావు: 3.00 నాటిక: 8.30 జానపద గేయాలు: 9.15 లలిత సంగీతం: 9.30 సంక్షిప్త శబ్ద చిత్రం: 10.30 సమాప్తి.

మహిళాలోకాన్ని విశేషంగా ఆకర్షిస్తున్న చిత్రరాజం!
పత్రికా ప్రశంసలు!
3 వ వారం
మహిళా ప్రశంసలు!
సంభాషణల రచయితగా శ్రీదాసరి నారాయణరావు ప్రతిభ, చిత్రం అంతా కనిపిస్తుంది!... — ఆంధ్రప్రభ
తల్లి శారదగాను... కుమార్తె రాధగాను... 'ఊర్వశి' శారద గొప్పగా నటించింది!... — ఆంధ్రపత్రిక
స్త్రీలను విపరీతంగా ఆకట్టుకోగల సెంటిమెంటల్ చిత్రం!... — విశాలాంధ్ర
హీరో కృష్ణ నటన పాత్రోచితంగా వుంది!... — ఆంధ్రజ్యోతి
'శారద' రాధగా మా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయింది!.... — వేమూరి అమ్మాజి
చిత్రం చూస్తున్నంతసేపు కంటతడిపెట్టని ప్రేక్షకులుంటే వారిని గుండెపాషాణమనే చెప్పాలి!...... — శ్రీమతి ఎం. అరుణకుమారి
మతి చలించినప్పుడు... శారద గుడి ఎదుట ప్రదర్శించిన నటన 'ఊర్వశి'ని సైతం మరపింప చేసింది! — శ్రీమతి పి. భారతి
మానసికంగా ఎదగలేని యీనాటి సమాజానికి యీ చిత్రం ఓ కనువిప్పు! — వి. విజయలక్ష్మి
శ్రీరాములు భాస్కరరావు సమర్పించు
శ్రీలక్ష్మీనరసింహా ప్రొడక్షన్స్
రాధమ్మపెళ్ళి
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
దాసరి నారాయణరావు
నిర్మాతలు: మాదు వెంకయ్య, రామతారకం
సంగీతం: రమేష్ నాయుడు [illegible]
ఆంధ్ర: రఘురామ ఫిలింస్ (తారకరామ [illegible])
నైజాం: శ్రీసీతారామ ఫిలింస్ (శ్రీతారకరామ ద్వారా)
ఆగష్టు 4వ తేది ఆదివారం ఉదయం 9 గం.లకు విజయవాడలోని సోనాబ్రిడ్జ్ హాలులో ఔత్సాహిక కళాకారులకు రాధమ్మపెళ్ళి పాటలపోటీలు (స్త్రీలకు మాత్రమే) జరుగును. వివరాలకు: తారకరామ అడ్వర్‌టైజర్స్ గాంధీనగర్, విజయవాడ-3 ఫోన్: 74527
విశాఖ శ్రీకాకుళం, ఒరిస్సా జిల్లాలకు: శ్రీ వెంకటేశ్వరాపిలింస్ - విశాఖపట్నం. తూర్పుగోదావరిజిల్లా: శ్రీ విఘ్నేశ్వరపిలింస్ - సామర్లకోట. పశ్చిమగోదావరిజిల్లా: శ్రీ ధర్మేశ్వర కంబైన్స్, [illegible], సీడెడ్: శ్రీనారిపిలింస్ - తిరుపతి, మైసూరు జి ఎమ్ కంబైన్స్, బెంగుళూరు.

నిజమన్నది నిప్పువంటిది!
నివురుగప్పి అది వుంటుంది!
ఎవరి గుండెల్లో ఎంతరగులు తుందో...
అన్నపూర్ణావారి
బంగారుకలలు ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: D. మధుసూదనరావు B.A.
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు
30 వ రోజు
నవయుగ

4 వ వారం
సహజత్వానికి దూరంగా ఉండే చిత్రాలకంటే
సహజత్వానికి దగ్గరగా ఉండే చిత్రాల ద్వారా
ప్రేక్షకులను మెప్పించడం కష్టం.
అనగనగా ఒకతండ్రి నవల్లోని
వ్యక్తులూ, సంఘటనలూ, ప్రతియింట్లోనూ కాక పోయినా,
ప్రతి ఊళ్ళోనూ, ప్రతి వీధిలోనూ కన్పించే టటువంటివే.
అటువంటి కథను చిత్రంద్వారా మీకు అందించడం అంటే
కత్తిమీద సాము చేయడమే.
అన్ని మార్పులతో పాటే నేడు తల్లి తండ్రులకూ,
బిడ్డలకూ మధ్యగల సంబంధంలో కూడా మార్పు వస్తున్నది.
ఎదిగిన బిడ్డలు తల్లి తండ్రులయెడలగల తమ
బాధ్యతలను తరచుగా విస్మరించడం జరుగుతున్నది.
అటువంటి బిడ్డలకు తమబాధ్యతలను
ఒక్కసారి గుర్తు చేయడమే యీ చిత్రం యొక్క
ప్రయోజనం.
వివేకవంతులైన మన ప్రేక్షకులు
ప్రయోజనాత్మకమైన చిత్రాలను తప్పక
ఆదరిస్తారనే నమ్మకంతోనే దీనిని చిత్రీ
కరించాను. నానమ్మకం సరియైనదే నని
యేకగ్రీవంగా రుజువు చేస్తున్న ప్రేక్షక
మహాశయులకు నామనఃపూర్వకమైన
కృతజ్ఞతను తెలియజేస్తున్నాను.
సి. యస్. రావు
లావణ్య పిక్చర్స్
అనగనగా ఒకతండ్రి
దర్శకత్వం: సి. యస్. రావు, బి.ఎ. (ఆనర్స్), [illegible]: మహేష్
ఆంధ్ర: విజయా కంబైన్స్, సీడెడ్: జయశ్రీ [illegible], నైజాం: జనతా పిక్చర్స్, మైసూర్: సుధాచిత్ర
VIJAYA

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రచురణ కర్త అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 ఫో. No